# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక








సంపుటి : 01 | సంచిక : 10 | గురువారం,- ఆగస్టు -20 -,2026 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | పేజీలు: 12 | వెల: అమూల్యం/-


## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు



ఢిల్లి : విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్ లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. అవి కాకపోగా, ఇటీవల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠశాలలు మూతపడ్డాయి. యువత భవిష్యత్తును మెరుగుపరిచే విధానాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. సాధారణ కుటుంబాలకు మిగతా..2లో

- విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ
- దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే
- ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ
- కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ


వివరాలు 2లో..

ఢిల్లి : ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళు తున్నాయని ఆయన ఆరోపించారు.

### అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా 60 కి.మీ. చొరబాటు.. ఖండించిన కేంద్ర మంత్రి రిజిజు


2

- భారత్-చైనా మధ్య సరిహద్దు ఇంకా స్పష్టంగా రూపుదిద్దుకోలేదన్న కేంద్రమంత్రి
- కాంగ్రెస్ ప్రభుత్వాలు సరిహద్దుల్లో మౌలిక వసతులు నిర్మించలేదని వెల్లడి
- తప్పుడు వీడియోలతో సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీయొద్దని వ్యాఖ్య
- సరిహద్దు ప్రాంతాల్లో ఐటీబీపీ పెట్రోలింగ్ బలోపేతం చేశామన్న కిరణ్ రిజిజు

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

- గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన
- వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం
- కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు
- హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ : తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు. గీత కార్మికుల జీవనోపాధిని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. మిగతా..2లో

### 22 బాధితులెవరూ ఆందోళన చెందొద్దు


2

- బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తామంతా మీకు అన్ని వేళలా అండగా ఉంటామని హరీశ్‌రావు హామీ
- బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు తెలంగాణభవన్‌లో 10 మంది న్యాయవాదులతో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని

### రైతుల ఆదాయాన్ని పెంచడమే బ్యాంకుల లక్ష్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

- రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు మరింత చురుగ్గా వ్యవహరించాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు.
- రైతులే బ్యాంకుల వద్దకు వచ్చే పరిస్థితి కాకుండా..
- బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లి అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందించాలని స్పష్టం చేశారు..


2 లో

హైదరాబాద్, ఆగస్టు 19: స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు

### జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య



- జమ్మూకశ్మీర్ భారత్‌లో కీలక భాగం అన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో పర్యటిస్తున్న యూఎస్ ప్రతినిధి
- భద్రత మెరుగుపడింది, ప్రయాణ ఆంక్షలు సడలించాలన్న రాయబారి
- ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాలతో భేటీ, లెఫ్టినెంట్ గవర్నర్‌తోనూ సమావేశం

ఢిల్లి : జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఇక్కడికి రావడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న తొలి అమెరికా రాయబారి ఆయనే కావడం విశేషం. బుధవారం శ్రీనగర్‌లో ఆయన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం సెర్గియో గోర్ మీడియాతో మాట్లాడుతూ, "భారత్‌లో ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. మిగతా..2లో

### భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు




- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
- పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
- టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
- నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
- 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు

హైదరాబాద్: భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్‌వలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశించింది. మిగతా..2లో

### రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి



2

- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు
- విశాఖ, రాయలసీమల్లోనూ భారీ జోనల్ గ్రంథాలయాల నిర్మాణం

## వెలిగొండ నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు

- వెలిగొండ నిర్వాసితులకు పరిహారం చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు
- రూ.200కోట్ల మేర నిర్వాసితులకు పరిహారం చెల్లించిన సీఎం
- చంద్రబాబు అన్ని సౌకర్యాలు కల్పించారన్న నిర్వాసితులు

అమరావతి : వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైన వేళ నిర్వాసితులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇవాళ మరో రూ.200 కోట్ల



పరిహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు. ఇప్పటికే ఓటీఎస్ కింద 2557 కుటుంబాలకు రూ.318 కోట్లు చెల్లించగా, తాజాగా మరో 1600 కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కులు అందాయి. దీంతో 4157 నిర్వాసిత కుటుంబాలకు ఇప్పటివరకు రూ.518 కోట్ల పరిహారం అందించినట్లైంది.

**వెలిగొండ నిర్వాసితులకు పరిహారం చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు**

త్యాగం చేసిన నిర్వాసితులకు అండగా నిలవడమే తమ సర్కార్ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వెలిగొండ కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు మిగతా..2లో

### ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి



- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా

అమరావతి : కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

## భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తించనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీజీఎఫ్‌డీసీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## రైతుల ఆదాయాన్ని పెంచడమే బ్యాంకుల లక్ష్యం

మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మీసేవీజులకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. జ+ుమీజు కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

## 22 బాధితులెవరూ ఆందోళన చెందొద్దు

హైదరాబాద్ : రేవంత్ సర్కారు ప్రజల ఆస్తులను 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో పలువురు బాధితులు ఇవాళ తెలంగాణభవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు వారికి భరోసా ఇచ్చారు. 22ఏ బాధితులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తామంతా మీకు అన్ని వేళలా అండగా ఉంటామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు తెలంగాణభవన్‌లో 10 మంది న్యాయవాదులతో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లీగల్ సెల్ సపోర్ట్‌తోపాటు ఎమ్మెల్యేలుగా తాము కూడా అధికారులతో, కలెక్టర్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేదాకా అండగా ఉంటామని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

## జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య

నేను ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఇది ఎంతో రమణీయమైన ప్రదేశం" అని కొనియాడారు. కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో, అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికలను (ట్రావెల్ అడ్వైజరీ) సడలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పలువురు అమెరికన్లు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా రాయబారి సెర్గియో గోర్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కానున్నారు. అనంతరం గురువారం ఆయన లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. కాగా, కశ్మీర్ సమస్యలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంతర్గత విషయాలని, ఇందులో వాషింగ్టన్ జోక్యం అవసరం లేదని, అందుకే అమెరికా రాయబారితో ఈ అంశాలను ప్రస్తావించబోనని ఒమర్ అబ్దుల్లా ఈ పర్యటనకు ముందే స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలపై మల్లు రవి స్పందన

**పరకాల టికెట్ మళ్లీ రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఇస్తామన్న రేవంత్**

**ఎన్నికలకు చాలా సమయం ఉండగానే టికెట్ ఎలా ప్రకటిస్తారన్న సుస్మిత**

**పార్టీలో క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవన్న మల్లు రవి**

హైదరాబాద్: తెలంగాణ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్లీ టికెట్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. పరకాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కొండా సుస్మిత మాట్లాడుతూ, ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే టికెట్ ఎలా ప్రకటిస్తారంటూ సీఎం వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కొండా మురళికి ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. తన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తే సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ముల భాగోతాలు, స్కాములను బయటపెడతానని హెచ్చరించడం ప్రకంపనలు సృష్టించింది. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న సుస్మిత వ్యాఖ్యలపై పూర్తి సమాచారం తెప్పించుకున్న తర్వాత క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీలో లక్ష్మణరేఖను దాటి ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ అంతర్గత వివాదంపై తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పందిస్తూ, పూర్తి నివేదిక ఇవ్వాలని పీసీసీ నాయకత్వాన్ని ఆదేశించారు. మరోవైపు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పందిస్తూ, పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అందరికీ శిరోధార్యమని, అనవసర వివాదాలకు ప్రాధాన్యం ఇవ్వబోనని తెలిపారు.

## అమిత్ షాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

ఢిల్లీ : బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయానికి అమిత్ షా ఇంకా పుట్టలేదని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ నేతల పాత్రను గుర్తుచేస్తూ, దేశభక్తి గురించి తమకు పాఠాలు చెప్పే హక్కు బీజేపీకి లేదని వ్యాఖ్యనించారు. దక్షిణ గోవాలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'బీజేపీ పదేపదే గాంధీ కుటుంబం సోనియా గాంధీ గురించి ప్రస్తావిస్తోంది. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికే అమిత్ షా ఇంకా పుట్టలేదు. ఆయన వయసెంత? 57 లేదా 58 ఏళ్లా? 56-58 ఏళ్ల వయసున్న నాయకులు మాకు దేశభక్తి గురించి చెబుతున్నారు. గాంధీజీ తన జీవితాన్నే దేశ స్వాతంత్ర్యం కోసం అంకితం చేశారు. నెహ్రూ 14 ఏళ్ల పాటు జైలులో గడిపారు. అలాంటి చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. దేశ స్వాతంత్ర్యం కోసం తమ నాయకులు పోరాడారు. మరి బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ నుంచి ఏ నాయకుడు స్వాతంత్ర్యం కోసం పోరాడారు? దేశభక్తి ఉంటే ఐక్యత గురించి బీజేపీ మాట్లాడాలి. ప్రజలను విడదీయడం, ఘర్షణలకు కారణమవడం దేశభక్తి కాదు. మత సామరస్యం, లౌకికవాదం, ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడమే నిజమైన దేశభక్తి' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 'మతం పేరుతో విభజన సరికాదు' లో తన బహిరంగ సభ జరిగిన ప్రాంతంలో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. లక్షలాది మంది సమక్షంలో తాను ప్రసంగించిన తర్వాత అక్కడ శుద్ధీకరణ చేయడమేంటని

# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

మొదటి పేజి తరువాయి

వారి ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ భూములు, కాలువ గట్ల వెంబడి ఈత, తాటి చెట్లను విరివిగా పెంచుతామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 5 లక్షల పరిహారం అందిస్తోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం గేదెలు, గొర్రెల పెంపకం వంటి కులవృత్తులను ప్రోత్సహించినట్టే చేసి, వారి పిల్లల చదువులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తమ ఇందిరమ్మ పాలనలో బహుజనుల పిల్లలు చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్ అధికారులు కావాలని



ప్రోత్సహిస్తున్నామని, ఇదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేసీఆర్ చేసింది కుటుంబ న్యాయం అయితే, తాను చేస్తోంది సామాజిక న్యాయం అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి కరవు రావాలని, రైతులు నష్టపోవాలని హరీశ్ రావు కర్ణాటక, తమిళనాడు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని విమర్శించారు. "క్షుద్ర పూజలు చేసే వారిని చెట్లకు కట్టేసి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గౌడ కులస్తులు తమకు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా 60 కి.మీ. చొరబాటు.. ఖండించిన కేంద్ర మంత్రి రిజిజు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్‌లోకి చైనా సైన్యం 60 కిలోమీటర్ల మేర చొచ్చుకొచ్చిందంటూ వస్తున్న వార్తలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. ఈ కథనాలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని స్పష్టం చేశారు. అరుణాచల్‌లోని అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో వాస్తవాధీన రేఖను దాటి చైనా సైనికులు లోపలికి వచ్చినట్లు స్థానికులు ఆరోపించిన నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "భారత్-చైనా మధ్య అరుణాచల్ ప్రదేశ్‌లో సుదీర్ఘ సరిహద్దు ఉంది. క్షేత్రస్థాయిలో ఈ సరిహద్దును ఇప్పటికీ పూర్తిస్థాయిలో, స్పష్టంగా నిర్ణయించలేదు. టిబెట్‌తో మన సరిహద్దును గతంలో సరిగ్గా గుర్తించకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో చైనా కార్యకలాపాలు పెరిగాయి" అని వివరించారు. స్థానికుల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెబుతూనే, బంగ్లాదేశ్‌కు చెందిన పాత వీడియోలను సామాజిక మాధ్యమాల్లో చూపిస్తూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ఇటువంటి చర్యలు సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనిక బలగాల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనలో గత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కిరణ్ రిజిజు ఈ సందర్భంగా ఆరోపించారు. "సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లు నిర్మించకపోవడమే తమ విధానమని నాటి రక్షణ మంత్రి ఏకే ఆంటోనీ పార్లమెంటులోనే చెప్పారు. దీనివల్ల చైనా మనకంటే ముందే అక్కడే మౌలిక సదుపాయాలను నిర్మించుకోగలిగింది. 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రోడ్లు లేని మారుమూల ప్రాంతాల్లోనూ యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాం" అని తెలిపారు. సరిహద్దులు స్పష్టంగా లేని కొన్ని



ఎత్తయిన ప్రాంతాల్లో చైనా గతంలోనే శిబిరాలు ఏర్పాటు చేసుకుందని, అంతేకానీ భారత గ్రామాలను ఆక్రమించుకోలేదని రిజిజు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఇండో-టిబెటన్ బార్డర్ పోలీస్ (ఐటీబీపీ) గస్తీని మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించారు.

# వెలిగొండ నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు

మొదటి పేజి తరువాయి

పరిహారం అందిస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.518 కోట్లు పరిహారం చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలని, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వెలిగొండ నిర్వాసితులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్ల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు సొంత ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు పరిహారం అందించడంతోపాటు పునరావాస కాలనీల్లో మౌలిక వసతులపై సర్కార్ దృష్టి సారించింది. మొత్తం ఏడు ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో వసతుల కల్పన చేపట్టగా పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో నిర్వాసిత కుటుంబాలు పునరావాస కాలనీలకు తరలివెళు_న్నాయి. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన వెలిగొండ నిర్వాసితులతో కలిసి నేతలు మాట్లాడారు. వెలిగొండ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని నేతలు స్పష్టం చేశారు. మిగిలిన రూ.400 కోట్ల పరిహారాన్ని కూడా త్వరలో చెల్లిస్తామని చెప్పారు. ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు నీరందిస్తామని తెలిపారు. పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టు పూర్తైనట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలో ఎనిమిదవ వింతని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులను ఓ క్రమపద్ధతిలో పూర్తి చేసింది. నిర్వాసితులకు రూ.900 కోట్ల పరిహారం చెల్లింపులో వైఎస్ జగన్ పైసా కూడా చెల్లించలేదు. వెలిగొండ పనులు పూర్తి చేయడం ఎంత ముఖ్యమో నిర్వాసితులు కూడా అంతే ముఖ్యం. నిర్వాసితులకు సంబంధించిన ఏడు కాలనీల్లో నాలుగు కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు పూర్తయ్యాయి. మిగిలిన మూడు కాలనీల్లో పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని' నిమ్మల రామానాయుడు వెల్లడించారు. వెలిగొండ విషయంలో గత ప్రభుత్వం నిర్వాసితులను, రైతులను తీవ్రంగా మోసం చేసిందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆరోపించారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తైనట్లు ప్రకటించి జాతికి అంకితం చేసిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందని విమర్శించారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబే తిరిగి దీన్ని ప్రారంభిస్తున్నారని చెప్పారు. నిర్వాసితులు గ్రామాలను ఖాళీ చేసి పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. మరోవైపు చెప్పినట్లుగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. వెలిగొండ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే నీటిని విడుదల చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. గత ఐదేళ్లలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును క్రమపద్ధతిలో పూర్తి చేయడంతోపాటు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికీ సమాన ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. తమకు జిల్లాతో పాటు వెలిగొండ పూర్తి చేసిన సీఎం పేరు మీద చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టాలని 117 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారని కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేం : ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అన్ని సౌకర్యాలు కల్పించారని నిర్వాసితులు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేమన్నారు. తాము చూడలేం అనుకున్న ప్రాజెక్టు పూర్తయినందుకు ఆనందంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. మొత్తంగా వెలిగొండ నిర్వాసితుల త్యాగాలకు పరిహారంతో ప్రభుత్వం భరోసా కల్పించింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఈ ప్రాజెక్టు పూర్తికి అడుగులు వేగవంతమయ్యాయి.

# మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది: ఖర్గే

మొదటి పేజి తరువాయి

ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తుల ప్రాబల్యం పెరుగుతోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో సంస్థల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఖర్గే అన్నారు.

### 'పేపర్ లీకులు నియామకాల జాప్యం'

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు. పేపర్ లీకులు, నియామక పరీక్షల్లో అక్రమాలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ పరిణామాలతో ఎక్కువగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. యువతలో దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆగ్రహం ఒక్కరోజులో పుట్టింది కాదని అన్నారు. వారి సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎప్పుడూ తగినంత సమయం కేటాయించలేదని, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా తాత్కాలిక చర్యలతో వాటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. దీంతో యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ తన రాజకీయ అజెండాలో చేర్చిందని ఖర్గే తెలిపారు. రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గూంజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లోనూ విద్య, పరీక్షలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ కోరిందన్నారు.

రామాలయ విరాళాల అంశంపైనా ప్రశ్నలు



ఈ సందర్భంగా అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు. విరాళాల నిధుల దుర్వినియోగం లేదా చోరీ జరిగిందన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాని ప్రజలకు సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఆర్థిక అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### చైనా చొరబాట్లపైనా ప్రశ్నలు

భారత్-చైనా సరిహద్దుల్లో చైనా చొరబాట్లకు సంబంధించిన వార్తలపైనా ఖర్గే స్పందించారు. జాతీయ భద్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని అన్నారు. అదే సమయంలో సరిహద్దుల పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు అడగకుండా జాతీయ భద్రత పేరుతో అడ్డుకోవడం కూడా సరికాదని వ్యాఖ్యానించారు. భారత సాయుధ దళాలపై తమకు అత్యంత గౌరవం ఉందని, అయితే సరిహద్దుల్లో వాస్తవ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

### రాజీవ్ గాంధీని గుర్తుచేసుకున్న ఖర్గే

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ కీలక రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటానికి బదులుగా దిగజారుతున్నాయని ఖర్గే వ్యాఖ్యానించారు. మతపరమైన ఉద్రిక్తతలు, రేవడి సంస్కృతి రాజకీయాల మధ్య విద్య, ఉపాధి అంశాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ఖర్గే, భారీ మెజారిటీతో ప్రభుత్వం నడిపినప్పటికీ రాజీవ్ గాంధీ యువతను తన విధానాల కేంద్రంగా ఉంచారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అందుబాటు ధరల్లో విద్యను విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే పేదలు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక పురోగతికి మార్గం చూపాయని పేర్కొన్నారు.

### కీలక నేతల హాజరు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఖర్గే అధ్యక్షత వహించారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సీనియర్ నాయకులు అంబికా సోని, ముకుల్ వాస్నిక్, పీ చిదంబరం తదితర అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో భాగంగా సొంత భవనాలు లేని 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు. ఇవాళ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుందని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.



### గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, పారిశ్రామి కవేత్తలు, పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తే గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేయవచ్చని పిలుపునిచ్చారు.

### అమరావతి, విశాఖ, రాయలసీమల్లో భారీ లైబ్రరీలు

అమరావతిలో గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్, తెలుగు కల్చరల్ సెంటర్‌తో అనుసంధానించి దేశంలోనే అత్యుత్తమ సెంట్రల్ లైబ్రరీని నిర్మించనున్నట్లు లోకేశ్ ప్రకటించారు. త్వరలోనే దీని డిజైన్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. దీనికి దీటుగా విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీ కేంద్రంగా ఒక జోనల్ లైబ్రరీని, రాయలసీమ కేంద్రంగా మరో అత్యాధునిక జోనల్ లైబ్రరీని అన్ని హంగులతో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పుస్తక పఠనం పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతుందని, వారిని స్మార్ట్‌ఫోన్లు, ఐప్యాడ్‌లకు దూరం చేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,ఆగస్టు ,20, 2026

www.trinetnews.com

## ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షికోత్సవ ఉత్సవం గాడిపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహణ



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026



మాచర్ల: ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షికోత్సవ వేడుకను మాచర్ల నియోజకవర్గంలో గాడిపర్తి శ్రీనివాసరావునేతృత్వంలో శుభౌత్సాహంతో నిర్వహించారు. జిల్లాపరిధిలోని విధివిధానాలతో కలిపి ప్రతిష్ఠాత్మకంగా జరిపిన ఈ ఉత్సవ కార్యక్రమానికి స్థానిక రాజకీయ, సామాజిక వర్గాల నుంచి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ లోని జర్నలిస్టు మిత్రులు కలిసి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని స్థానిక సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులు చేతకు అందజేశారు. పత్రంలో ప్రధానంగా పౌర సౌకర్యాల, పేద వారి సంక్షేమ కార్యక్రమాల వేగవంతత, గ్రామ శోలపరమైన అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై తక్షణ చర్యల కోరుదల వెలిబుచ్చారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులకు వివరాలు పంపి త్వరిత నిర్ణయాల పై చర్యలు తీసుకోవాలని స్థానిక నేతృత్వం ఆశ ప్రకటించింది.

తదుపరి కార్యక్రమంలో, వేడుక నిర్వాహకులు స్వామి వివేకానంద సేవాశ్రమానికి చేరి వృద్ధులు మరియు అనాథుల కోసం అన్నప్రాసాద విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగస్వామ్యంగా హాజరైన అధికారులు, సామాజిక కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు వృద్ధులు, చిన్నారులకు ఆహారాన్ని అందజేశారు మరియు సేవాశ్రమ సిబ్బందితో మాట్లాడి అదనపు అవసరాలపై సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ మీడియా ప్రతినిధులు వైవిధ్యంగా పాల్గొన్నారు. పాల్గొనిన ప్రముఖ జర్నలిస్టులు, 0న్యూస్ ఇన్ చానెల్ ప్రతినిధులలో బిగ్ టీవీ జానీ, ఏబీఎన్ సాయి, ఎన్టీవీ అక్బర్, వై రామచంద్ర రెడ్డి, మహా టీవీ గణేష్, 99 టీవీ కరిముల్లా, ఆంధ్రజ్యోతి రవి, ఆది విశ్ణు యాదవ్, బత్తిన మల్లి, గంటా ధనుంజయ, సిటీ కేబుల్ సునీలు, దుర్గి కోవూరు శీను, కోట యోహాను, సుమన్ టీవీ శివ, ఐ న్యూస్ రాజా, ప్రైమ్ 9 వెంకీ, ప్రజానాడి శ్రీను, ఎస్ఎం సుభాని, చిన్న నాయక్ తదితరులు ఉన్నారు. వారికి నాయకత్వం చూపిన గాడిపర్తి శ్రీనివాసరావు స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాజెక్టుల ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడుతూ ప్రజా పక్షంతో కలిసి పనిచేయాలని ఉత్సాహపూర్వకంగా ఆహ్వానించారు. నిర్వాహకులు ప్రకారం, ఈ దినోత్సవం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, మీడియా, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయాన్ని పెంచడం అనే ద్రిష్టితో ప్లాన్ చేయబడినదని చెప్పారు. స్థానికులు, భాగస్వాములు గొప్ప స్పందనతో పాల్గొనగా విజయవంతమయిన కార్యక్రమంగా ఇది నిలిచిందని అతడి కార్యవర్గం అభిప్రాయపడింది.

## మొగల్తూరు లో మెగాస్టార్ అభిమానులు సేవా కార్యక్రమాలువసతి గృహ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, డిస్టనరీలు పంపిణీ వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్నసొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026





మెగాస్టార్ చిరంజీవి అభిమానులు గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు కోరారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని సోమవారం మొగల్తూరు ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు లక్కు బాబి ఆద్వర్యంలో నోట్ పుస్తకాలు, డిస్టనరీలు, వసతి గృహంలో విద్యార్థులకు అవసరం అయ్యే రెండు సీలింగ్ పాన్లు బహుకరించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పేదలకు, అనారోగ్య సమస్యలతో ఉన్నవారందరికి అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా కార్యచరణచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి అభిమాన సంఘు అధ్యక్షుడు కొపెల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, మండల అభిమాన సంఘు ఉపాధ్యక్షుడు మైలాబత్తుల రాంబాబు, అభిమానులు , ముక్కు పుల్లయ్య నాయుడు, ముక్కు గిరి, దాసరి కృష్ణాజీ, దేశంశెట్టి శ్రీను, మెండి రాజేష్, పులపర్తి ప్రతాప్, దూసనపూడి సత్యనారాయణ, ముక్కు గిరి, వాటాల దుర్గరాజు, నంబుల నాగబాబు, కవురు నాగేశ్వరరావు, గుగ్గిలపు శివరామకృష్ణ, బళ్ళ సత్తిబాబు, బొక్కా చంటి, గన్నాబత్తుల రామ్కుమార్, మేడిద ప్రభాకర్,

## ఇచ్చిన హామీని నెరవేర్చిన జిల్లా కలెక్టర్పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు మహిళా వ్యాపారవేత్తకు రూ.80 వేల ఆర్థిక సహాయం

### ఒక చిన్న ఆలోచనకు ప్రోత్సాహం.. ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

ఒక చిన్న ఆలోచనకు ప్రభుత్వ ప్రోత్సాహం తోడైతే.. అది ఒక కుటుంబానికి ఆర్థిక భరోసాగా మారుతుంది. ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, వారి ఆశయాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "పల్లె వీక్షణ" కార్యక్రమం ఇందుకు మరోసారి నిదర్శనంగా నిలిచింది.

నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ముత్తుకూరు మండలం పిడతాపోలూరు పంచాయతీ జంగాలకండ్రిగ గ్రామానికి చెందిన ఎద్దుల కళ్యాణికి రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జిల్లా కలెక్టర్ ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.జిల్లా కలెక్టర్ మానసపుత్రికగా నిర్వహిస్తున్న "పల్లె వీక్షణ" కార్యక్రమంలో భాగంగా 2026 జూన్ 19న ముత్తుకూరు మండలం పిడతాపోలూరు పంచాయతీ జంగాలకండ్రిగ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భ్రమరాంబిక సంఘ సభ్యురాలు ఎద్దుల కళ్యాణి ఏర్పాటు చేసిన కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఈ యూనిట్‌లో రైతుల వద్ద నుంచి పశువుల పేడను కొనుగోలు చేసి, దానిని కంపోస్ట్‌గా మార్చి, అందులో వేపపిండిని కలిపి నాణ్యమైన కంపోస్ట్ ఎరువును రైతులకు అందిస్తున్నారు. అదేవిధంగా అరటి, మామిడి పండ్ల వ్యాపారం కూడా నిర్వహిస్తున్నారు. కళ్యాణి చేస్తున్న కృషిని, రైతులకు అందిస్తున్న నాణ్యమైన ఎరువును, ఆమె నిర్వహిస్తున్న వ్యాపార కార్యకలాపాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.ఈ సందర్భంగా కళ్యాణి, ఆమె భర్త తమ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు వేపకాయల పొడి తయారు చేసే యంత్రాన్ని కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎంత మొత్తం అవసరమని కలెక్టర్ అడగగా రూ.80 వేల వరకు అవసరమని వారు తెలిపారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తన సొంత నిధుల నుంచి రూ.80 వేల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి, పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీని నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కార్యరూపంలోకి తీసుకువచ్చారు. రూ.80 వేల చెక్కును స్వయంగా కళ్యాణికి అందజేసి, మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకత్వానికి, ప్రజల ఆశయాలకు అండగా నిలిచే పరిపాలనకు కలెక్టర్ హిమాన్షు శుక్ల నిదర్శనంగా నిలిచారు.

ప్రజా సమస్యలను కేవలం వినడంతోనే పరిమితం కాకుండా, వాటికి పరిష్కారం చూపడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ఉన్న ప్రతిభను, ఆలోచనలను, చిన్నతరహా వ్యాపారాలను గుర్తించి ప్రోత్సహించడం "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రత్యేకత. ఒక మహిళ తనకు తానుగా ఉపాధి కల్పించుకోవడమే కాకుండా, రైతులకు ఉపయోగపడే కంపోస్ట్ ఎరువును తయారు చేస్తూ, తన వ్యాపారాన్ని విస్తరించాలనే ఆలోచనతో ముందుకు రావడాన్ని జిల్లా కలెక్టర్ ప్రోత్సహించడం మహిళా సాధికారతకు మరింత ఊతమిచ్చింది.

ఈ ఆర్థిక సహాయం అందుకోవడం పట్ల కళ్యాణి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పల్లె వీక్షణలో తన సమస్యను విని, తాను కోరిన సహాయానికి సానుకూలంగా స్పందించడమే కాకుండా, ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకుని రూ.80 వేల ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన దుర్గాభవానీ

### కుటుంబ సభ్యులు గురువుల ప్రోత్సాహం వల్ల ఇది సాధ్యమైందివిజేత దుర్గ భవాని

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026



భీమవరం రూరల్ మండలం వెంప ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ములుగుర్తి దుర్గాభవానీ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పూర్ణచంద్రరావు విలేకరులతో మాట్లాడుతతూ ఈనెల 19 నుండి తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయిలో పోటీల్లో దుర్గాభవానీ పాల్గొంటుందన్నారు. కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటిన దుర్గాభవానీకి పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ బి.శ్యాంబాబు, ఉపాధ్యాయులు బి.సంధ్యారాణి, గ్రామ పెద్దలు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. అనంతరం దుర్గ భవాని మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో నిలవడానికి మా కుటుంబ సభ్యులు గురువులు ప్రధాన కారణం అని వారి ప్రోత్సాహం వల్ల పట్టుదలతో అటు చదువులోని ఇటు క్రీడల్లోని రాణిస్తున్నానని దృఢ సంకల్పం పట్టుదల ఉంటే ఎక్కడినుంచైనా విజయాలు సాధించవచ్చు అని ఈ విషయం తెలియక చాలామంది పిల్లల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్ మోజులో పడి అధిక ఫీజులు చెల్లించలేక అప్పుల ఊబిలో కురుకుపోతున్నారని దుర్గ భవాని తెలిపారు. క్రీడా పోటీల్లో దుర్గాభవానీ మరింత ప్రతిభ కనబర్చి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## పాత, కొత్త నూతనగూడెంలో టీడీపీ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, మండల అధ్యక్షులు మంగిలి వెంకటరమణ



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, పాత , కొత్త నూతనగూడెం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హాజరయ్యారు, గ్రామ ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు,విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు మంచి స్పందన వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, నల్ల రాంబాబు, బెజవాడ గోపి, ఎడ్ల వినోద్, పూనం శశికళ, మడత లక్ష్మి, జల్లెపల్లి సుబ్బారావు, పట్నాల నారాయణరావు, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి రూ.20 లక్షల విరాళం



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి కు ఆర్. సుభాషిణి రూ. 20 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక సంక్షేమ బోర్డు చైర్మన్ హిమాన్షు శుక్లా కి అందజేశారు.దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న సాయుధ దళాల సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ఆర్. సుభాషిణి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సాయుధ దళాల సంక్షేమానికి అందించిన ఉదారమైన సహకారానికి ఆర్. సుభాషిణిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూదరాళ్ల పంచాయతీలో రహదారుల దుస్థితి.

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని పలు రహదారులు అధ్వానంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా పరిణమించాయని వైఎస్సార్‌సీపీ పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ ఆవేదన వ్యక్తం .వంతమర్రి నుంచి గరిమండ, గొర్రిలమెట్ట నుంచి అన్నవరం, కన్నవరం నుంచి కునుకూరు, కన్నవరం నుంచి బొడ్డుమామిడి వరకు ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సులు కూడా గ్రామాలకు చేరుకోలేని దుస్థితి నెలకొందని అన్నారు.రహదారుల దుస్థితి కారణంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శివకుమార్ పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే రహదారులను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల నూతన రహదారులు నిర్మించాలని,అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## అమడగురు ఆదర్శ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తు

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026



ఆమడగూరు మండలం (ఆంధ్రప్రభ) ఆగస్టు 17 గాజులపల్లి దగ్గర వెలిసిన ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ శ్రీమతి కే శిరీష బాయితెలిపారు ఆదర్శ కళాశాలలో 9 10 11 12 తరగతి లకు పిజిటి భౌతిక శాస్త్రం బోధించుటకుగాను గంటల ప్రకారం గంటకు 250 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వబడుతుంది సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ బీఈడీ అర్హత కలిగి ఉండవలెను అర్హత కల అభ్యర్థులు మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ అదర్స్ పాఠశాలలో సమర్పిస్తే ప్రిన్సిపల్ శిరీష భాయ్ మేడం ఎంఈఓ ఆఫీస్ లో అప్లికేషన్ అందజేస్తారని తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ కు రెండు అర్జీలు



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మిర్తిపాడుకు చెందిన ఎమ్. మణికంఠ ఉండేశ్వరపురంలోని తన పొలానికి రీసర్వే నిర్వహించాలని కోరారు. అలాగే వంగలపూడికి చెందిన ఎ. పోసియ్య సీతానగరంలో తండ్రి ద్వారా వచ్చిన 40 సెంట్ల భూమి తన అన్న పేరుపై ఉందని, దాన్ని సరిచేసి ఇద్దరికీ సమానం చేసి పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారని భారతి తెలిపారు.

## శ్రీ కోదండరామ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి విజయలక్ష్మి

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026



స్థానిక చిన్నకొండెపూడి గ్రామంలో సోమవారం నాడు శ్రీ కోదండరామ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన కోడే దుర్గారావు, ఆకుల రత్తయ్య దంపతుల చేతుల మీదుగా వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా సాగింది. ఈ శంకుస్థాపన మహోత్సవంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ విచారణకు హాజరైన సినీనటి నిధి అగర్వాల్

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026



బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల కేసులో సినీనటి నిధి అగర్వాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల కోసం హవాలా మార్గాల ద్వారా నిధులు స్వీకరించారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఆమెకు నోటీసులు జారీ చేశారు.

ఈ పరిణామాల మధ్య విచారణ నిమిత్తం ఆమె ఈడీ అధికారుల ఎదుట ప్రత్యక్షమయ్యారు. కాగా, గతంలో వివిధ బెట్టింగ్ అప్లికేషన్లకు ప్రచారం కల్పించారనే ఆరోపణలపై దాదాపు 21 మంది ప్రముఖ సెలబ్రిటీలపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కోవలోనే ఇప్పటికే పలువురు ప్రముఖులను కూడా విచారణ పేరుతో అధికారులు ప్రశ్నించారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్ శకుంతల మేడంకు ఘన సన్మానం



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

కడం: నచ్చన్ ఎల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల మేడం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న శకుంతల మేడంను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బొడ్డు గంగన్న మాట్లాడుతూ, నచ్చన్ ఎల్లాపూర్ గురుకుల పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రగతికి శకుంతల మేడం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకోవడం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంతో పాటు కడం మండలానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్పందన, కార్యదర్శి శాంత, ఎఫ్ఏ కమలాకర్, అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, గురుకుల పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానం ఉత్తర్వులు అమలు చేయండి:

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026




ఐరాల: వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ముద్రణ విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని 'శ్రీ వరసిద్ధి వినాయక దళిత సత్రం సంక్షేమ సేవా కమిటీ' అధ్యక్షులు ఆర్. రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారికి తపాల ద్వారా ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాణిపాకపట్నం, పైపల్లె, సిద్ధంపల్లి వాసులను ఉభయదారులుగా ఆహ్వాన పత్రికలలో ముద్రించకూడదని దళిత సత్రం సేవా కమిటీ తరఫున ఈ నెల 4న ఇచ్చిన ఫిర్యాదుపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు ఎండోమెంట్ తరఫు లాయర్ కూడా సమ్మతించారని పేర్కొన్నారు. కాబట్టి, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు తమ ఫిర్యాదుపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే బ్రహ్మోత్సవ పత్రికలను ముద్రించాలని కోరారు. అలా కాకుండా ముద్రణ చేపడితే కోర్టు దిక్కార నేరం కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, పరదేశి, మూర్తి, బాబు, మురగేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానం ఉత్తర్వులు అమలు చేయండి:




ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

ఐరాల: వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ముద్రణ విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని 'శ్రీ వరసిద్ధి వినాయక దళిత సత్రం సంక్షేమ సేవా కమిటీ' అధ్యక్షులు ఆర్. రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారికి తపాల ద్వారా ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాణిపాకపట్నం, పైపల్లె, సిద్ధంపల్లి వాసులను ఉభయదారులుగా ఆహ్వాన పత్రికలలో ముద్రించకూడదని దళిత సత్రం సేవా కమిటీ తరఫున ఈ నెల 4న ఇచ్చిన ఫిర్యాదుపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు ఎండోమెంట్ తరఫు లాయర్ కూడా సమ్మతించారని పేర్కొన్నారు. కాబట్టి, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు తమ ఫిర్యాదుపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే బ్రహ్మోత్సవ పత్రికలను ముద్రించాలని కోరారు. అలా కాకుండా ముద్రణ చేపడితే కోర్టు దిక్కార నేరం కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, పరదేశి, మూర్తి, బాబు, మురగేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే.



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

మొగల్తూరు ఏరియా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన ఆధ్వర్యం లో బుధవారం ఫోటోగ్రాఫర్స్‌డేకార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. మొగల్తూరు జాతీయ రహదారికెమెరాకనుగొన్న లూయిస్‌డాగురేచిత్రపటానికికెమెరాకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

187వ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు లక్కు శేషు మాట్లాడుతూ డాగూరె కెమెరాను కనుగొనడంతో ఎన్నో లక్షల మంది జీవనభృతి పొందుతున్నామన్నారు. యువ ఫోటో గ్రాఫర్స్ కు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం సాధించేందుకు స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వాలని మొగల్తూరు ఏరియా అసోసియేషన్కు స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు దొంగ సుబ్రహ్మణ్యం, గొల్ల డేవిడ్ ప్రభాకర్, తోట చిట్టి బాబు, కుక్కల సత్యనారాయణ, కార్యదర్శి సత్తినేని ఆనంద్, బొక్కా మురళీ, మల్లుల సత్యనారాయణ తిరుమాని ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామిదేవస్థానం నందు వరుణజపం మరియు వరుణ హోమం:

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కు చెందిన మొగిలి గ్రామంలో వెలసి యుండు శ్రీ స్వయంభు మొగిలీశ్వర ఆలయ ఆవరణలో వరుణ జపం మరియు హోమం జరపవలసినదిగా కమీషనరు హిందూ దేవాదాయశాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో విస్తారంగా వానలు పడాలని , రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ఆలయములో వరుణ జపం మరియు వరుణ హోమం మొగిలి ఈశ్వర ఆలయం ఈవో మునిరాజులు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది తో కలసి వేదమంత్రాలు మధ్య వరుణ్ జపం హోమం జరిపిస్తున్నారు కమిషనర్ హిందూ దేవదాయ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈరోజు అనగా 19 8 26 వ తేదీ బుధవారం నాడు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు వరుణ జపం మరియు వరుణ హోమం నిర్వహించడం జరిగినది ఆలయము నందు రెండు ప్రధాన కలశములు ఏర్పాటు చేసి వాటికి శాస్త్రోక్తంగా గణపతి పూజ ,వరుణ పూజ అనంతరం నిర్వహించి ఆలయము వెలుపల గల కోనేరు వద్ద ముగ్గురు రుత్వికులు చేత వరుణ జపం కార్యక్రమం చేయడం జరిగినది మరల వరుణ జపం పూర్తి అయిన తరువాత ఆలయము లోపల ఐదుగురు రుత్వికుల చేత వరుణ హోమం, నైవేద్యం పూర్ణాహుతి అనంతరం ప్రతిష్టించిన కలశం తీసుకొని వెళ్ళి స్వామి వారికి అభిషేకం,హారతినిర్వహించడంజరిగినది. ఈకార్యక్రమములో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.బి. విజయకుమార్ , కార్యనిర్వహణాధికారి ఎ. మునిరాజ ఆలయ అర్చకులు గంగాధర్ గురుకుల్, సోము, పవన్ దండపాని కార్తిక్ మరియు ఆలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్‌లు.



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

మడుపల్లి: పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ మడుపల్లి పాఠశాలలో గత విద్యా సంవత్సరం వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాల్లో నిలిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు కెనరా బ్యాంక్ మధిర శాఖ ఆధ్వర్యంలో నగదు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ మధిర శాఖ మేనేజర్ శ్రీ బాబ్జి హాజరై విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కెనరా బ్యాంక్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. స్కాలర్‌షిప్‌లలో భాగంగా 10వ తరగతి విద్యార్థిని మేడా వైష్ణవికి రూ. 5,000, 9వ తరగతి విద్యార్థిని మోదుగు సంజనకు రూ. 5,000, 8వ తరగతి విద్యార్థిని యేసుపోగు షారోన్‌కు రూ. 5,000, 7వ తరగతి విద్యార్థిని జక్కి అక్షయకు రూ. 3,000, 6వ తరగతి విద్యార్థిని కనకపూడి నిహారికకు రూ. 3,000, 5వ తరగతి విద్యార్థిని యేసుపోగు సవితకు రూ. 3,000 చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు.

విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందజేసిన కెనరా బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ యాజమాన్యానికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# మధిర 14వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం.

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

మధిర: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 14వ డివిజన్‌లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి సంబంధించి రోడ్ల కొలతలు, ప్రదేశ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నాయకులు తెలిపారు. పట్టణంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు వర్షపు నీరు, మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోన ధనికుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్



శ్రీపాలశెట్టి వెంకట్రావు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిరియాల వెంకటరమణ గుప్తా, రంగా శ్రీను, పట్టణ కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న శ్రీనిధి కళాశాల



ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

మధిర: శ్రీనిధి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 45 రోజుల ప్రత్యేక పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమం తొలిరోజు తరగతులను కళాశాల చైర్మన్ వై. అనిల్‌కుమార్ నెహ్రూ అధ్యక్షతన ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ అనిల్‌కుమార్ నెహ్రూ మాట్లాడుతూ డిగ్రీ విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులు ముందుగానే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వంతో పాటు నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో 45 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ శిక్షణలో పోలీసు కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్, అటవీశాఖ, బ్యాంకింగ్, రైల్వే నియామక బోర్డు, సిబ్బంది ఎంపిక కమిషన్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహించడంతో పాటు నమూనా పరీక్షలు, సాధన పరీక్షలు నిర్వహించి ప్రత్యేక అధ్యయన సామగ్రిని అందించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వైఫల్యంతో వెనుకబడుతున్న మహేంద్రులు(మేధరులు).

**- మహేంద్రుల(మేధరుల) అభివృద్ధికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**

**- సామాజిక ఉద్యమకారులు కనికరపు లక్ష్మీకాంతం డిమాండ్**

ట్రై నెట్ న్యూస్। 19 ఆగస్టు 2026

మహేంద్రలను(మేధరులను) ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, వారి అభివృద్ధిపై మాత్రం సరైన దృష్టి సారించడం లేదని సామాజిక ఉద్యమకారులు కనికరపు లక్ష్మీకాంతం తెలిపారు.

ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మహేంద్రల జీవన పరిస్థితుల్లో ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, ఆర్థిక అభివృద్ధి వంటి రంగాల్లో



మహేంద్రలకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరంఉందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మహేంద్రలు సామాజికంగా, ఆర్థికంగా మరింత వెనుకబడుతున్నారని లక్ష్మీకాంతం పేర్కొన్నారు. వారి జీవనోపాధికి భరోసా కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహేంద్రల సమస్యలను గుర్తించి వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మహేంద్రల ఓట్లను మాత్రమే కాకుండా వారి భవిష్యత్తును కూడా ప్రభుత్వాలు పట్టించుకోవాలని, సమాన అభివృద్ధి కోసం ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కనికరపు లక్ష్మీకాంతం డిమాండ్ చేశారు.

# “వన్ ఇండియా , వన్ కమ్యూనిటీ -- సేవతో ఐక్యత, భారత్--సౌదీ స్నేహంతో మరింత బలం.” దమ్మాములో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

సౌదీ అరేబియా దమ్మామ్‌లో వేలాది మందిని ఒక్కచోట చేర్చిన ఇండియన్ ఓవర్సీస్ ఫోరం “ఇండియా ఏ80” స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దమ్మామ్, సౌదీ అరేబియా: ఇండియన్ ఓవర్సీస్ ఫోరం లులు మాల్ దమ్మామ్ భాగస్వామ్యంతో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిందిఈ వేడుకకు 3,000 మందికి పైగా ప్రజలు హాజరై దేశభక్తి, సంస్కృతి, కమ్యూనిటీ భాగస్వామ్యం మరియు భారత్--సౌదీ స్నేహానికి ప్రతీకగా నిలిచారు. దమ్మామ్‌లో నిర్వహించిన వరుసగా రెండో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ఇది. 2025లో నిర్వహించిన తొలి భారీ కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ ఏడాది కూడా తూర్పు ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాల నుంచి కుటుంబాలు, కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయం, రియాద్ కమ్యూనిటీ వెల్ఫేర్ కౌన్సిలర్ శ్రీ వై. సబీర్, మానవ వనరులు మరియు సామాజిక అభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ మన్సూర్ అల్-బినాలి, సౌదీ అరేబియన్ క్రికెట్ ఫెడరేషన్ (సఫ్ ) డైరెక్టర్ అబ్దుల్‌రహ్మాన్ అల్‌జోహానీ,గౌరీ శంకర్ పరీఖ్, పలువురు కమ్యూనిటీ నాయకులు, వ్యాపార ప్రతినిధులు మరియు ఆహ్వానిత ప్రముఖులు హాజరయ్యారు. లులు మేనేజ్‌మెంట్ తరఫున లులు ఈస్టర్న్ ప్రావిన్స్ రీజినల్ డైరెక్టర్ షమ్నాస్ పల్లికండి, కమర్షియల్ మేనేజర్ హాసీఫ్ హక్కీమ్ పాల్గొన్నారు. భారీ కమ్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడంలో లులు మాల్ అందిస్తున్న చురుకైన భాగస్వామ్యాన్ని ఇది ప్రతిబింబించింది.

నేషనల్ ప్రెసిడెంట్ దేవేంద్ర భంగాలే, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ముఖేష్ గుప్తా, నేషనల్ ట్రెజరర్ సుమేష్ చెరువత్తూర్, ఈస్టర్న్ ప్రావిన్స్ నాయకత్వ బృందం, సభ్యులు మరియు వాలంటీర్లు కూడా కార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమంప్రారంభంలో ముందుగా సౌదీ అరేబియా జాతీయ గీతం, అనంతరం భారత జాతీయ గీతం ఆలపించారు. ఆతిథ్య దేశం పట్ల గౌరవాన్ని,భారతదేశంపట్ల గర్వాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారతదేశంలోని భిన్న సంస్కృతులు, ప్రాంతాల వైవిధ్యాన్ని ప్రతిబింబించే దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో భాగంగా వందే మాతరం కూడా ప్రదర్శించబడింది. పిల్లలు, యువత మరియు మహిళలకు కార్యక్రమంలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. చిన్నారుల కోసం నిర్వహించిన కలరింగ్ పోటీలో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత కోసం నిర్వహించిన “వికసిత్ భారత్ ఛాలెంజ్” ద్వారా భారతదేశ భవిష్యత్తుకు





సంబంధించిన తమ ఆలోచనలను పంచుకునే అవకాశం కల్పించారు.

అలాగే “నారీ శక్తి -- వాయిసస్ అఫ్ ఇండియా ఏ2047” కార్యక్రమం ద్వారా మహిళలకు వేదిక కల్పించి, భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది దిశగా దేశ భవిష్యత్తుపై తమ ఆకాంక్షలను వ్యక్తం చేసే అవకాశం ఇచ్చారు.

“జర్నీ అఫ్ ఇండియా ” పేరిట భారతదేశ అభివృద్ధి, పురోగతి మరియు విజయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు, విజువల్ ప్రజెంటేషన్లు ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల సంస్కృతులను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు “భిన్నత్వంలో ఏకత్వం” అనే భారతీయ స్ఫూర్తిని చాటాయి. ఈ సందర్భంగా మాట్లాడిన వై. సబీర్ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. భారతీయ వారసత్వం, విలువలతో అనుసంధానంగా ఉంటూనే సౌదీ సమాజానికి సానుకూలంగా సహకరించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. భారతీయ కమ్యూనిటీ చేస్తున్న సేవలు, రెండు దేశాల ప్రజల మధ్య పెరుగుతున్న సంబంధాలు భారత్--సౌదీ స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు.

ఐ ఓ ఎఫ్ ఈస్టర్న్ ప్రావిన్స్ ప్రెసిడెంట్ శ్రీ అనిల్ మల్పానీ మాట్లాడుతూ, కమ్యూనిటీ ఐక్యతను బలోపేతం చేయడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అన్నారు.

“వన్ ఇండియా , వన్ కమ్యూనిటీ ” --- మనం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఉండవచ్చు, భిన్న భాషలు మాట్లాడవచ్చు, వేర్వేరు వృత్తులకు చెందినవారై ఉండవచ్చు. కానీ మనమంతా ఒకే కమ్యూనిటీ. సేవ, సంస్కృతి మరియు భాగస్వామ్యం ద్వారా కుటుంబాలు, యువత, మహిళలు, ప్రొఫెషనల్స్, కార్మికులు, కమ్యూనిటీ సంస్థలు మరియు వాలంటీర్లను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఐఓఎఫ్ లక్ష్యం.

ఈ కార్యకలాపాలు కేవలం భారీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా కమ్యూనిటీ వెల్ఫేర్, ఆరోగ్యం, విద్య, యువత మరియు మహిళల భాగస్వామ్యం, ఉద్యోగ మరియు ప్రొఫెషనల్ సపోర్ట్, వాలంటీరింగ్ మరియు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ వంటి అనేక రంగాల్లో కొనసాగుతున్నాయని మల్పానీ తెలిపారు. భారత రాయబార కార్యాలయం, సౌదీ ప్రభుత్వ సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రొఫెషనల్స్ మరియు ఇతర కమ్యూనిటీ సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా మరింత బలమైన, ఐక్యమైన కమ్యూనిటీని నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమానికి లభించిన అపూర్వమైన కమ్యూనిటీ మద్దతు మరియు వాలంటీర్ల సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సంస్థలు, భాగస్వాములు, కుటుంబాలు మరియు వ్యక్తులు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తే ఎంతటి విజయాన్ని సాధించవచ్చో ఈ కార్యక్రమం నిరూపించిందని అన్నారు. ఈ సందర్భంగా ఐఓఎఫ్ సతీష్ కార్డు ను కూడా పరిచయం చేశారు. వ్యక్తులు, కుటుంబాలను, అందించే అత్యవసర సహాయం, రక్తదాతల నెట్‌వర్క్, వాలంటీరింగ్ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు ఇతర కమ్యూనిటీ సేవలతో అనుసంధానించే కార్యక్రమంగా దీనిని రూపొందించారు. కార్యక్రమంలో ముఖ్యమైన ఘట్టంగా ఐ ఓ ఎఫ్ సేవ రత్న పురస్కారాలను మన్సూర్ అల్-బినాలి, శ్రీ వై. సబీర్ మరియు గౌరీ శంకర్ పరీఖ్లకు అందజేశారు. కమ్యూనిటీకి వారు అందించిన సేవలు, సహకారం మరియు మద్దతును గుర్తిస్తూ ఈ పురస్కారాలను ప్రదానం చేశారు.

అలాగే హాస్పిటాలిటీ, రిసెప్షన్, స్టేజ్ కోఆర్డినేషన్, పోటీలు, క్రౌడ్ సపోర్ట్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, మీడియా మరియు లాజిస్టిక్స్ వంటి వివిధ విభాగాల్లో పనిచేసిన భారీ వాలంటీర్ బృందం సేవలను కూడా ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ప్రతిబింబించింది. వివిధ భాగస్వాములు మరియు స్పాన్సర్లు కూడా కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక సహకారం అందించారు.

భారతీయులు మరియు సౌదీ ప్రతినిధులతో పాటు అన్ని తరాల ప్రజలు పాల్గొన్న ఈ రెండో ఇఫ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక, కేవలం ఒక ఉత్సవంగా కాకుండా ఒక బలమైన సందేశాన్ని అందించింది:

“వన్ ఇండియా , వన్ కమ్యూనిటీ -- సేవతో ఐక్యత, భారత్--సౌదీ స్నేహంతో మరింత బలం.”

# మాచర్లలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

ప్రధానాంశం: పల్నాడు జిల్లా మాచర్లలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వినతిపత్రం అందజేత - ప్రధాన డిమాండ్లు: ఈ ఆవిర్భావ వేడుకల సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు జర్నలిస్టులు ఒక విస్తృతమైన వినతిపత్రం సమర్పించారు. సమాజంలో నిత్యం




ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ వృత్తిపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే, జర్నలిస్టుల సౌకర్యార్థం మాచర్లలో ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని వారు తమ వినతిపత్రంలో బలంగా డిమాండ్ చేశారు

ప్రాధాన్యత మరియు విశేషాలు: ప్రజాస్వామ్యానికి నాలుగవ స్థంబంగా నిలిచి, ఎలాంటి భయాలకు లోనుకాకుండా నిర్భయంగా బాధ్యతలు నిర్వర్తించే జర్నలిస్టుల అభ్యున్నతికి ఇత్తక్తెయ సంఘాల ఆవిర్భావ దినోత్సవాలు ఎంతగానో స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# వడ్డెరల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగాలి

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

రాష్ట్రంలో వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక మరియు ఉపాధి సమస్యలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో అన్ని వర్గాలవారితో సమానంగా గుర్తింపు పొంద?సిన ఈ సామాజిక వర్గానికి సంబంధించి ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో సరైన ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. స్థానికంగా తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత చెన్నై, బెంగళూరు,



హైదరాబాద్ వంటి నగరాలకు మేస్త్రి పనుల నిమిత్తం వలస వెళ్తున్నారు. అక్కడ వారు పడుతున్న కష్టాలు,ఎదుర్కొంటున్నఇబ్బందులుఆందోళనకరం .ప్రభుత్వాలు మరియు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పదవులు దక్కినప్పటికీ, క్షేత్రస్థాయిలో అట్టడుగు వర్గాల బతుకులు మారాలని, వలసల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర సంఘాల సమన్వయంతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలుప్రతిఅర్హులైన కుటుంబానికి పారదర్శకంగా అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. కుల వృత్తులను నమ్ముకున్నవారికి ఆర్థిక భరోసా కల్పించడం, సమస్యలపై నిలదీసి ప్రశ్నించడంద్వారానేహక్కులనుసాధించుకోగలమని, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ దిశగా ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నారు.

# కైలాస పర్వతం శివుడి నివాసమా?.. ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలు!



ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

ప్రాముఖ్యత: టిబెట్‌లోని కైలాస పర్వతం ప్రకృతి అద్భుతాలతో పాటు నమ్మకాలు, పురాణాలకు కేంద్రంగానిలుస్తోంది.?దైవికనమ్మకం: హిందువులు దీనినిపరమశివుడినివాసంగాభావిస్తారు. ఎదురవుతున్నమిస్టరీ:6,638మీటర్లఎత్తులోఉన్నఈపర్వతాన్నిఎవరూఅధిరోహించలేకపోవడం ఒక మిస్టరీ. కారణాలు: దీనికి భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, కఠినమైన మార్గాలు కారణాలుగా చెప్పబడుతున్నాయి. ఆధ్యాత్మిక విశేషాలు: హిందూ మతంతో పాటు బౌద్ధ, జైన, టిబెటన్ బోన్ సంప్రదాయాల్లోనూ దీనికి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది.

# జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని పిడిఎస్ఎఫ్- డి ఎస్ ఎఫ్ ఐ సంఘాల డిమాండ్

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో గల పాలిటెక్నిక్ విద్యార్థులతో పిడిఎస్ఎఫ్, - డి ఎస్ ఎఫ్ ఐ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ , రాస్తారోఖో నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్ రాజ్ , జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్ లు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులను శక్తి పాలసీ లో కలుపుతూ, ఐటిఐ తో సమానంగా ఉంచలని జీవో 97 ను ముందుకు తీసుకువచ్చింది... ఇది పూర్తిక విద్యార్థులను వెనక్కి నెట్టే ప్రక్రియ అని పాలిటెక్నిక్, డిప్లమా విద్యార్థుల పై పూర్తిగా నిర్లక్ష్యనికి గురించేయడమేనని కావున తక్షణమే ఈ జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలి.

పాలిసెట్ లో నుండి డిప్లమా కోర్సును శక్తి పాలసీ కు మార్చాకూడదు..మూడు ఏళ్ల డిప్లమా కోర్సుకు... లేబర్




యాక్టివిటీ లోకి మార్చాకూడదని .డిప్లమా టెక్నీకల్ కోర్సు. ఐటిఐ లోకి చేర్చాకుండా చూడాలని,లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఈ ప్రభుత్వం ఆడకూడదని .. ను బలోపేతం శక్తి పాలసీ ని వెనక్కి తీసుకోవాలని ఈ జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలని... లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి కుమార్, డివిజన్ నాయకులు ఉదయ్, నాయకులు జాదవ్ ప్రణయ్, ఈ ర్యాలీకి మద్దతుగా సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్ మద్దతుగా పాల్గొనడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి.. ఆచూకీ కోసం పోలీసు వారి విజ్ఞప్తి



ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

చిలకలూరిపేట పట్టణ పరిధిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లేదా కుటుంబ సభ్యులకు సంబంధించిన పూర్తి వివరాలు లభించకపోవడంతో ఆయన వివరాలు తెలియరాలేదు. మృతుడిని గుర్తించగలిగిన వారు లేదా ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఎవరైనా ఈ సమాచారం ద్వారా ఆచూకీ తెలుసుకుని చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌నుసంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మృతుడి ఫోటోను పరిశీలించి ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం చేరేలా సహకరించాలని పోలీసులు కోరారు. గమనిక: ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు ఆలస్యం చేయకుండా చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో తెలియజేయగలరు.

# సర్-2 సమీక్ష సమావేశానికి భారీ ఎత్తున తరలి వెళ్లిన ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరులు

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

బాన్సువాడ నియోజకవర్గం నుంచి 150 కార్లల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్- 2 సమీక్ష సమావేశానికి బయలుదేరిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రానున్న నేపథ్యంలో ఏనుగు రవీందర్ రెడ్డి తన బలం నిరూపించడానికి 1500 మంది ప్రజా ప్రతినిధులు, ఏనుగు రవీందర్ రెడ్డి శ్రేణులు పెద్ద ఎత్తున నిజామాబాద్కు బయలుదేరి వెళ్లారు. వర్ని చౌరస్తా నుంచి ఈ ర్యాలీ



నిజామాబాద్ వరకు చేరుకుంది. కనివిని ఎరుగని రీతిలో భారీ సంఖ్యలో కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ కు చేరుకున్నారు.

# కొత్తపేట ఎక్స్ రోడ్ భూపతిపూర్ మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి అనుకుంటా మహేష్అనే యువకుడు మృతి నేత్రదానం చేసిన మహేష్ కుటుంబీకులు



ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026

వడ్డెర కాలానికి చెందిన అనుకుంటా మహేష్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులు మానవత దృక్పథంతో ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి నేత్రాలను దానం చేశారు మహేష్ కళ్ళ ద్వారా మరో ఇద్దరి జీవితంలో వెలుగు నింపి గొప్ప నిర్ణయం కుటుంబ సభ్యులు గ్రామ స్నేహితులు కన్నీరు మున్నిరవుతూ అభినందించారు



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట ఎక్స్ రోడ్ భూపతిపూర్ మార్గమధ్యంలో ఈరోజు జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో రాయికల్ మండలంలోని కొత్తపేట వడ్డెర కాలనీకి చెందిన అలకుంట మహేష్ అని యువకుడు మృతి చెందాడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో మహేష్ వాహనం కింద చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు ఈ ఘటనతో వడ్డెర కాలనీలో విషాదఛాయలు అలుము కొన్నాయి శోకసముద్రంలో మునిగిపోయారు

# భక్తులతో పోటెత్తిన ఇంకొల్లు మండలం పాలిమేర శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు

ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026



బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పరిధిలోని ప్రసిద్ధ పొలిమేర శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానికంగా ఈ ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉండటంతో, స్వామివారిని దర్శించుకోవడానికి ఉమ్మడి గుంటూరు జిల్లా నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పోటెత్తారు. దీనితో ఆలయ ప్రాంగణం పూర్తిగా శివనామస్మరణతో మరియు భక్త జన సందోహంతో మార్మోగింది. భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. స్వామివారి ప్రత్యేక దర్శనాల కోసం వచ్చిన భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఎంతో పవిత్రత కలిగిన ఈ క్షేత్రంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు తగిన ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ తదితర సౌకర్యాలను కల్పించడంతో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పొలిమేర ఆంజనేయ స్వామివారి దీవెనలు పొందడానికి విచ్చేసిన భక్తులతో ఈ ప్రాంతంలో పూర్తిగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# మాచర్లలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం

**పల్నాడు జిల్లా మాచకోటప్పకొండ ఘాట్ రోడ్డులో ప్రమాదకరంగా మలుపులు.. పట్టించుకోని అధికారులు**

త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ప్రధానాంశం: పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండ ఘాట్ రోడ్డులో ప్రయాణం వాహనదారులకు ప్రాణసంకటంగా మారుతోంది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు మాత్రం తగిన భద్రతా చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

?ప్రమాదాలకు ప్రధాన కారణాలు: ఘాట్ రోడ్డులోని పలు నిటారువైన మలుపుల వద్ద వాహనాలు అదుపుతప్పడానికి సరైన వేగ నియంత్రికలు (స్పీడ్ బ్రేకర్లు) మరియు సూచిక బోర్డులు లేకపోవడమే ప్రధాన కారణమని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భద్రతా లోపాలు – రక్షణ గోడల కొరత: పల్నాడు జిల్లా పరిధిలోని ఈ ఘాట్ రోడ్డులో ప్రమాదకర మలుపుల వద్ద వాహనాలు లోయలలోకి దూసుకుపోయే ముప్పు పొంచి ఉంది. దీనిని



నివారించడానికి పటిష్టమైన ఇనుప రాడ్లతో కూడిన రెయిలింగ్స్ (సెక్యూరిటీ బారికేడ్లు) లేదా పటిష్టమైన రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా అధికారుల స్పందన శూన్యంగానే ఉంది.

?ప్రజల డిమాండ్: ఇప్పటికైనా రోడ్డు భద్రతా అధికారులు, పంచాయతీ రాజ్ మరియు రవాణా శాఖ అధికారులు స్పందించి కోటప్పకొండ ఘాట్ రోడ్డులో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రాణ నష్టాలు జరగకముందే తక్షణమే స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం, రక్షణ గోడల పటిష్టత మరియు హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నార్లలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

?వినతిపత్రం అందజేత – ప్రధాన డిమాండ్లు: ఈ ఆవిర్భావ వేడుకల సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు జర్నలిస్టులు ఒక విస్తృతమైన వినతిపత్రం సమర్పించారు. సమాజంలో నిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ వృత్తిపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే, జర్నలిస్టుల సౌకర్యార్థం మాచర్లలో ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని వారు తమ వినతిపత్రంలో బలంగా డిమాండ్ చేశారు.

ప్రాధాన్యత మరియు విశేషాలు: ప్రజాస్వామ్యానికి నాలుగవ స్థంబంగా నిలిచి, ఎలాంటి భయాలకు లోనుకాకుండా నిర్భయంగా బాధ్యతలు నిర్వర్తించే జర్నలిస్టుల అభ్యున్నతికి ఇత్తక్రియ సంఘాల ఆవిర్భావ దినోత్సవాలు ఎంతగానో స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ అభ్యర్థిగా తుమాటి మాధవరావు నామినేషన్ దాఖలు

త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ప్రధానాంశం: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (YSRCP) తరఫున ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ ప్రక్రియ వివరాలు: అమరావతిలోని అసెంబ్లీ కార్యదర్శి వద్ద తుమాటి మాధవరావు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణతో పాటు పలువురు వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రత్యక్షంగా హాజరై ఆయనకు పూర్తి మద్దతు తెలిపారు. పార్టీ అధినేత దిశానిర్దేశం:




అంతకుముందు తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ ఎమ్మెల్సీల సమావేశంలో తుమాటి మాధవరావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మండలిలో డిప్యూటీ చైర్మన్ స్థానం ఖాళీగా ఉండటంతో ఈ ఎన్నిక ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వైయస్ జగన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

నేపథ్య విశేషాలు: ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెంకు చెందిన తుమాటి మాధవరావు, స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రస్తుతం శాసనమండలిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ నిర్ణయం మేరకు ఆయన ఎన్నిక లాంఛనప్రాయం కానుండటంతో రాజకీయ వర్గాల్లో దీనిపై ప్రాధాన్యత సంతరించుకుంది.

# రాష్ట్ర బిజెపి కార్యాలయంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఓబీసీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా నారాయణ

త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

సర్వాయి పాపయ్య గౌడ్ జయంతి సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారికి గణ నివాలులు అర్పించడం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావ్ పాల్గొని సర్వాయి పాపయ్య గురించి మాట్లాడుతూ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి మనపై వీరుచుకుపడుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలని ఆయన అప్పటి నిరంకుశ పాలకులను ఎదిరించిన సర్వాయి పాపన్న గౌడ్ నాయకుడని కొనియాడారు అలాగే రాయికల్ కు



చెందిన రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని అక్కడికి వచ్చిన నాయకులతో కలిసి అన్ని విషయాలు చర్చించుకున్నారు ఈ కార్యక్రమం లో మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ , మరియు మల్కాజ్గిరి



పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , మరియు ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఓబీసీ రాష్ట్ర పదధికారులు ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ ,ఓబీసీ రాష్ట్ర అధికార ప్రదినిది శ్రీనివాస్ రాంపురం కార్యక్రమం లోపాల్గొనడం జరిగింది.

# కలికోట సూరమ్మ ప్రాజెక్టు కు మొదటి సారి 10 కోట్లు రెండవ సారి 34.50 కోట్లు మూడో సారి 35.50కోట్లు మొత్తం ఇప్పటి వరకు 80 కోట్లు నిధులు మంజూరు.

**కలికోట సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల కు మూడో సారి 35.50 కోట్లు నిధులు మంజూరు హర్షం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మేడిపల్లి,కథలాపూర్, భీమారం మండలాల ప్రజలు**

త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల రైతుల సాగునీటి అవసరాలకు కీలకమైన కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి భారీగా నిధులు మంజూరు చేసింది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల భూసేకరణకు మూడో విడతగా రూ.35.50 కోట్ల నిధులను విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. తాజాగా విడుదలైన నిధులను జగిత్యాల జిల్లా కలెక్టర్ ఖాతాలో అధికారులు జమ చేశారు.కలికోట సూరమ్మ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా గుర్తించి పనులను వేగవంతం చేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయించడంతో నిర్మాణ పనులు ఇప్పటికే ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా కుడి, ఎడమ కాలువల భూసేకరణ ప్రక్రియకు అవసరమైన నిధులను దశలవారీగా విడుదల చేస్తూ పనులకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్‌తో గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఆధ్వర్యంలో 37 నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఉద్యమాలకు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మద్దతుగా నిలిచింది. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలికోట సూరమ్మ ప్రాజెక్టును సందర్శించి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టుకు ప్రాధాన్యత కల్పించి నిధులు విడుదల చేస్తుంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. దీంతో ప్రాజెక్టు పనులు వేగం పుంజుకున్నాయి. కుడి, ఎడమ కాలువల భూసేకరణకు మొదటి విడతలో రూ.10 కోట్లు, రెండో విడతలో రూ.34.50 కోట్లు, తాజాగా మూడో విడతలో రూ.35.50 కోట్లు విడుదలయ్యాయి. మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.80 కోట్ల నిధులు విడుదల మంజూరు కావడం జరిగింది..

కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తయితే మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల్లోని రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. వ్యవసాయంపై ఆధారపడుతున్న వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. ఏళ్లుగా ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్న రైతులు ప్రభుత్వం వరుసగా నిధులు మంజూరు చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కలికోట సూరమ్మ ప్రాజెక్టును ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు

# నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం.. కార్లు దగ్ధం

త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

విషయ విశ్లేషణ మరియు వివరాలు:

ఘటన స్థలం: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులో ఉన్న ఎస్.ఎస్.బి. కార్ డెకార్ గ్యారేజ్‌లో ఈ భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

ప్రమాదానికి ప్రధాన కారణం: గ్యారేజ్‌లో కార్లకు వెల్డింగ్ పనులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెల్డింగ్ నిప్పురవ్వలు కార్లపై పడటంతో క్షణాల్లోనే మంటలు వ్యాపించాయి.ప్రాణనాయం తప్పిన వైనం: మంటలు వేగంగా ఎగసిపడటంతో అప్రమత్తమైన గ్యారజ్ సిబ్బంది వెంటనే ప్రాణభయంతో బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది.ఆస్తినష్టం మరియు అంచనా: ఈ ప్రమాదంలో గ్యారేజ్‌లో ఉంచిన ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు ఇన్నోవా కార్లతో పాటు మొత్తం కార్లు మరియు సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా దాదాపు కోటి రూపాయల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.స్థానికంగా భయాందోళన: గ్యారజ్




నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడి పరిసర ప్రాంతాలను కమ్ముకోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

అధికారుల స్పందన: సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# గత నెలరోజులుగా మృత్యువుతో పోరాడి సౌదీ అరేబియా రియాద్‌లో తుదిశ్వాస విడిచిన అన్నమయ్య జిల్లా రామాపురానికి చెందిన లక్ష్మీనారాయణ





త్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

గల్ఫ్ లో మరణిస్తే ప్రభుత్వాలు చెబుతున్నట్టు ఏలాంటి సౌకర్యాలు కల్పించదశీ లేదనటానికి ఇది ఒక సామెతగా ఏపీ అన్నమయ్య జిల్లా రామాపురానికి చెందిన బి. లక్ష్మీనారాయణ సుమారు ఆరు నెలల క్రితం డ్రైవర్‌గా పనిచేయడానికి సౌదీ అరేబియాకు వచ్చారు. గత నెల 22వ తేదీన ఆయనకు ఛాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో, ఆయన స్పాన్సర్ రియాద్‌లోని కింగ్ ఫహద్ మెడికల్ సిటి ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల్లో ఆయన గుండె రక్తనాళాల్లో మూడు చోట్ల సుమారు 90 శాతం వరకు బ్లాకేజీలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో ఈ నెల 3వ తేదీన ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.అయితే శస్త్రచికిత్స అనంతరం ఆయన కిడ్నీలు పనిచేయడం నిలిచిపోవడంతో కోమాలోకి వెళ్లిపోయారు. చికిత్సకు ఆయన శరీరం స్పందించడం లేదని వైద్యులు కుటుంబసభ్యులకు తెలిపారు. గత నెలరోజులుగా మృత్యువుతో తీవ్రంగా పోరాడిన లక్ష్మీనారాయణ చివరకు కన్నుమూశారనే వార్త అత్యంత విషాదకరమని సాట , టసా , జిటిఓ జిఐఓ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషాద సమయంలో కొన్ని అంశాలను ప్రస్తావించకతప్పదని సాట , టసా ,జి టి ఓ, జి ఐ ఓ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు వ్యక్తులు తాము అధికార పార్టీ నాయకులమని, అపనేట్స్ కు సంబంధించిన వ్యక్తులమని చెప్పుకుంటూ, లక్ష్మీనారాయణ కి సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన వ్యక్తులను బెదిరించడం, వ్యక్తిగత విమర్శలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలను పలువురు తెలుగు ప్రజలు, సామాజిక కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.

ఇలాంటి అత్యంత విషాదకర పరిస్థితుల్లో కూడా రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం, మానవత్వం కంటే వ్యక్తిగత ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని వారు కోరారు.

ఈ విషయమై టసా (తెలుగు అసోసియేషన్ అఫ్ సౌదీ అరేబియా ) వ్యవస్థాపక అధ్యక్షులు తిరుపతిస్వామి స్వర్ణ (స్వామి) మాట్లాడుతూ, ఈరోజు ఉదయం సుమారు 10 గంటల సమయంలో కె ఎఫ్ ఎం సి ఆసుపత్రి నుంచి ఒక వైద్యుడు తనకు ఫోన్ చేసి, లక్ష్మీనారాయణ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, అత్యవసరంగా ఆసుపత్రికి రావాలని కోరారని తెలిపారు.వెంటనే ఆఫీసు లో అనుమతి తీసుకుని ఆసుపత్రికి వెళ్లినట్లు స్వామి తెలిపారు. అయితే అప్పటికే వైద్యుల బృందం ఎంతగానో ప్రయత్నించినప్పటికీ లక్ష్మీనారాయణ గారిని కాపాడలేకపోయామని వైద్యులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్రానికి చెందిన సామాజిక కార్యకర్త మహమ్మద్ షబ్బీర్ తో కలిసి లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి ఈ విషాద సమాచారాన్ని తెలియజేసినట్లు స్వామి తెలిపారు. మహమ్మద్ షబ్బీర్ మొదటి నుంచీ లక్ష్మీనారాయణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, రాష్ట్రాలుగా విడిపోయినా మనమంతా తెలుగువారమే అనే మానవతా దృక్పథంతో ఆయన కుటుంబసభ్యులకు సహకరిస్తూ వచ్చారని పేర్కొన్నారు.అదే సమయంలో, వైస్సార్సీపీ నాయకుల ఆదేశాల మేరకు వైస్సార్సీపీ సౌదీ అరేబియా కన్వీనర్ రబ్బానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆసుపత్రిలో ఉండి కుటుంబసభ్యులకు సహకరించడం అభినందనీయమని పలు తెలుగు సంఘాల ప్రతినిధులు పార్టీలకు అతీతంగా కొనియాడారు.అయితే, లక్ష్మీనారాయణ పరిస్థితి విషమంగా ఉందని తెలిసినప్పటికీ, ఒక్క అపనేట్స్ కోఆర్డినేటర్ కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆసుపత్రికి వచ్చి కుటుంబసభ్యులకు అండగా నిలవకపోవడం, మృతదేహాన్ని మార్చురీకి తరలించడం వంటి కీలక ప్రక్రియల్లో సహకరించకపోవడం ఎంతో బాధాకరమైన విషయమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో లక్ష్మీనారాయణ గారి యజమాని బంధువు, ఆయనతో కలిసి పనిచేస్తున్న మరో డ్రైవర్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని, లక్ష్మీనారాయణ గారి పరిస్థితి గురించి స్వామి, మహమ్మద్ షబ్బీర్ మరియు రబ్బానీ గారిని మరియు వైద్యులను కూడా అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఆ సమయంలో లక్ష్మీనారాయణ గారి ఆర్థిక, కుటుంబ పరిస్థితులను యజమాని బంధువుకు వివరించి, వారి సహాయం కోరినట్లు స్వామి, మహమ్మద్ షబ్బీర్ మరియు రబ్బానీ తెలిపారు.దీనికి యజమాని కుటుంబం వెంటనే స్పందిస్తూ, “లక్ష్మీనారాయణ మా కుటుంబసభ్యుడి లాంటి వారు. ఆయన కుటుంబానికి మేము అండగా ఉంటాము” అని భరోసా ఇవ్వడం తమకు ఎంతో ధైర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందని స్వామి గారు తెలిపారు.

ఇలాంటి అత్యంత విషాద సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించాల్సింది పోయి, వ్యక్తిగత లేదా ప్రచార ప్రయోజనాలకు అవకాశం కల్పించడం అత్యంత విచారకరమని పలువురు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు మానవత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృత్యువుతో పోరాడుతున్న సమయంలో 11 రోజులపాటు ఆయనను పరామర్శించడానికి రాని వ్యక్తులు, ఆయన మరణించిన విషయం తెలిసిన తరువాత కూడా సాయంత్రం వరకు ఆసుపత్రికి రాని వ్యక్తులు, ఇప్పుడు మృతదేహాన్ని భారత్‌కు పంపించే ప్రక్రియలో తమ పేరుతో అఫిడవిట్ ఇవ్వాలని కోరడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనే విషయాన్ని తెలుగు సమాజం, సామాజిక కార్యకర్తలు మరియు పలు తెలుగు సంఘాలు గమనిస్తున్నాయని పలువురు తెలిపారు.

ఈ ఘటన మనందరికీ ఒక గుణపాఠంగా నిలవాలని వారు పేర్కొన్నారు. విషాద సమయంలో రాజకీయాలకు, వ్యక్తిగత ప్రచారానికి, స్వార్థ ప్రయోజనాలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా మానవత్వంతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవడమే నిజమైన సేవ; ఆ సేవకు రాజకీయ రంగు పులమడం మాత్రం సమంజసం కాదని పలువురు పేర్కొన్నారు.

“మన తెలుగు వారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా, ఎలాంటి ఆపదలో ఉన్నా, విషయం తెలిసిన వెంటనే పార్టీలకు, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేసేందుకు ముందుంటాం” అని సాట రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ తెలిపారు.

లక్ష్మీనారాయణని మొదటగా పరామర్శించిన సాట ప్రతినిధి సింగు నరేష్ కుమార్‌తో పాటు సాట ప్రతినిధులు నూరుద్దీన్, కాజా ముజమ్మిల్ ఉద్దీన్, ముదిగొండ శంకర్, హైమద్ అబ్దుల్ కరీమ్, లోకేష్ కోకిల మరియు ఇతర సాట ప్రతినిధులు కూడా ఆయన కుటుంబానికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే, లక్ష్మీనారాయణ గారి విషయంలో తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులమని, అపనేట్స్ ప్రతినిధులమని చెప్పుకుంటూ శోకసముద్రంలో ఉన్న కుటుంబసభ్యులతో వ్యవహరించిన తీరుపై సౌదీ అరేబియాలోని పలు తెలుగు సంఘాలు, తెలుగు ప్రజలు మరియు సామాజిక కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.

ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యతను విస్మరించడం అత్యంత బాధాకరమని, మానవత్వానికి ప్రాధాన్యత ఇవ్వకుండా వ్యవహరించడం సమాజానికి తప్పుడు సందేశాన్ని ఇస్తుందని వారు పేర్కొన్నారు.ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్న నేపథ్యంలో, అపనేట్స్ ద్వారా పెద్ద సంఖ్యలో కోఆర్డినేటర్లను నియమించినప్పటికీ, ఒక తెలుగు వ్యక్తి విదేశీ గడ్డపై ప్రాణాలతో పోరాడుతున్న సమయంలోనూ, అనంతరం మృతి చెందిన సమయంలోనూ ఆయనను పరామర్శించడానికి ఒక్క కోఆర్డినేటర్ కూడా సాయంత్రం వరకు ఆసుపత్రికి రాకపోవడం బాధాకరమైన విషయమని పలువురు తెలుగు ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రవాసాంధ్రుల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలు కేవలం పదవులు, హోదాలు, ప్రచారం కోసం కాకుండా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ఉపయోగపడాలని తెలుగు ప్రజలు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఒక తెలుగు వ్యక్తి విదేశీ గడ్డపై ప్రాణాలు కోల్పోయినప్పుడు పార్టీలకు అతీతంగా, మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పలు తెలుగు సంఘాలు, సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు.

లక్ష్మీనారాయణ మృతికి సాట , టసా ,జి టి ఓ, జి ఐ ఓ,ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబసభ్యులకు మంచి జరగాలని కోరారు

# నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయింపునకు అనుమతి లేదు

## అసెంబ్లీలో స్పష్టత ఇచ్చిన మంత్రి నారాయణఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రశ్నకు సమాధానం

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

అమరావతిలో అమలులో ఉన్న భూకేటాయింపు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు భూములు కేటాయించే అవకాశం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు అమరావతిలో భూమి కేటాయింపు అంశంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు.

బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తమ స్టేట్ ఆఫీస్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం అమరావతిలో ఐదు ఎకరాల భూమిని కోరుతూ సీఆర్డీఏకు దరఖాస్తు చేసిందని మంత్రి తెలిపారు. అయితే అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆ భూమిని కేటాయించే అవకాశం లేకపోవడంతో అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు 2024 నవంబర్ 25న ఇచ్చిన ఆదేశాల ఆధారంగా అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించిన రూల్స్, రెగ్యులేషన్స్ రూపొందించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భూముల కేటాయింపునకు సంబంధించి ఆరు రకాల మోడల్స్‌తో రూల్స్, ఐదు రకాల మోడల్స్‌తో రెగ్యులేషన్స్ రూపొందించామని వివరించారు. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ ఆధారంగానే అమరావతిలో భూముల కేటాయింపు జరుగుతోందన్నారు.

2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 228లోని అమరావతి భూకేటాయింపు నియమావళి రూల్ 5 ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 229లోని అమరావతి భూకేటాయింపు నిబంధనావళి క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూమి కేటాయింపు సాధ్యం కాదని తెలిపారు.ఆయా నిబంధనల ప్రకారం నామినేషన్ లేదా దరఖాస్తు ప్రాతిపదికన ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయించేందుకు అనుమతి లేదని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల నిబంధనలకు అనుగుణంగానే బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై మంత్రిగత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.3 వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఫైనాన్స్ శాఖ ఇప్పటికే మెజారిటీ పెండింగ్ బిల్లులను చెల్లించిందని మంత్రి తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వీలైనంత త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.మిగిలిన బిల్లుల విషయంలో ఫైనాన్షియల్ ఫీజిబిలిటీని పరిశీలించిన అనంతరం వాటిని కూడా చెల్లించే చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహణ

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026





ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) 70వ వార్షిక దినోత్సవ కార్యక్రమాన్ని వినుకొండ పట్టణంలో ఏపియూడబ్ల్యూజే నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టు మిత్రులందరూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని, జర్నలిస్టుల సమస్యలు మరియు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. అనంతరం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యార్లగడ్డ ఆజాద్, సందు కోటేశ్వరరావు, శ్రీను, రెడ్డి నగేష్, వై.రమేష్, గురవయ్య, యార్లగడ్డ సాయి, కరిముల్లా ఏపియూడబ్ల్యూజే నాయకులు, వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డు లో కొత్త కరెంట్ స్తంభం ఏర్పాటు : భీమవరపు శ్రీనివాసరావు.




ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 19వ వార్డులో పాడైపోయి ఉన్న కరెంట్ ఇనుప స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభం వేయించడం జరిగిందని 88వ బూత్ కన్వీనర్ భీమవరపు శ్రీనివాసరావు తెలిపారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు






ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

కరెంట్ తీగలు వేప చెట్టుకు తగులుతూ ప్రమాదానికి సంకేతమిస్తున్న దృశ్యం వెల్దుర్తి మండలం పట్లవీడు పంచాయతీ యర్రబాలెం గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న నారయ్య హోటల్ వద్ద దర్శనమిస్తుంది. పెద్ద ఈదురుగాలులు వీచే సమయంలో వేపచెట్టు కొమ్మలు కరెంట్ తీగలకు తగులుతూ ఉండటం వల్ల ఏ టైం లో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి, చెట్టు కొమ్మను తొలగించి, ఇక ముందు జరగబోయే ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కుంకుడు చెట్టు కూడా కరెంట్ తీగలకి తగులుతూ, మండ్లి బయన్న ఇంటి ముందు ఉన్న వేప చెట్టు కొమ్మలు కూడా మెయిన్ లైన్ కరెంట్ తీగలకు తగులుతూ గాలి వచ్చినపుడు నిప్పు రవ్వలు వస్తుండటంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. కావున అధికారులు దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# పంచాయతీ పుంతలపై మట్టి మాఫియా కన్ను



**-మట్టి మాఫియా దాటికి పంచాయతీ పుంత కనుమరుగు**
**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**-సెటిల్మెంట్ దందాను ప్రేరేపిస్తున్న అధికారులు**
**-నరసాపురం జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంజేటి దానం ఆరోపణ**



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి ఇంజేటి వారి పాలెం సమీపంలో గల 36 లింకులుగలపంచాయతీ పుంత కనుమరుగయిందని జనసేన పార్టీ నరసాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇంజేటి దానం ఆరోపించారు. గ్రామంలో ప్రజలకు పంచాయతీ చెరువు వద్దకు రాకపోకలకు ఉపయోగపడే పుంతలను నిబంధనలు అతిక్రమించి అక్రమంగా ఇసుక తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారని ఇంజేటి దానం తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపట్టాల్సిన అధికారులు విధులు మరచి మట్టి మాఫియా దారులకు సమాచారం అందించి సెటిల్మెంట్లను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీ పుంతలను పరిరక్షించాలని, అక్రమంగా మట్టి తవ్వకాలు మరియు తరలింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజేటి దానం డిమాండ్ చేశారు. మండల అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఈవ్యవహారాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తే ఈ వ్యవహారాన్ని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దృష్టికి తీసుకెళ్తానని ఇంజేటి దానం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు జీతాలు ఇచ్చేది ప్రజా సమస్యలు, ఇబ్బందులు పరిష్కరించడానికే అని సెటిల్మెంట్లు వ్యవహారం ముందుకు నడపడానికి కాదని ఇంజేటి దానం గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పుంతలను పునరుద్ధరించి, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.

# నేటినుండి గోలగమూడి వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026



భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమము, గొలగమూడి, వెంకటాచలం మండలం, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి ఆరాధన మహోత్సవములు ది. 18.నుండి ది. 24వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిచే నియమింపబడిన ఆశ్రమ కమిటి ఆధ్వర్యములో జరుపబడును. ఈ మహోత్సవములకు షుమారు మూడు లక్షల వరకు భక్తులు వచ్చెదరు. భక్తులకు అవసరమగు వసతి నిమిత్తమై 275 గదులు మరియు 50 వేల చదరపు అడుగులు విస్తీర్ణము గల నాలుగు డార్మెటరీలు కలవు. భక్తులకు అవసరమగు అన్ని ప్రదేశములలో మంచినీటి సదుపాయము ఏర్పాటు చేయడమైనది. భక్తులందరికి మధ్యాహ్నము, రాత్రి నిర్ణీత సమయములలో అన్న ప్రసాదము ఏర్పాటు చేయబడును. భక్తులకు ఇబ్బందిలేకుండా సమాధి మందిరమునకు క్యూలైన్ల ద్వారా వచ్చుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఆరాధనమహోత్సవములలో ప్రతిరోజు ఉ. 10.00 గం.లకు మరియు రాత్రి గం. 9.00 లకు శ్రీ స్వామి వారి వాహన సేవ మొదలగును. వాహన సేవా కార్యక్రమములలో భజన, కోలాటం కార్యక్రమములు తిరుమల తిరుపతి దేవస్థానముల వారిచే ఏర్పాటు చేయబడినవి. ది. 18. నుండి 22 వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గం.లకు నెల్లూరు కళాదీప్తి సంస్థ ఆధ్వర్యములో సాంస్కృతిక కార్యక్రమములు, ది 18, 23, 24 తేదీలలో రాత్రి 9.00 గం.లకు రాష్ట్రస్థాయి కళాకారులచే పౌరాణిక నాటకములు ఏర్పాటు చేయబడినవి. ది 24.08.2026 న ఉదయం 9.00 గం.ల కు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులచే శ్రీ స్వామివారికి పట్టువస్త్రముల సమర్పణ, ఉ. 10.00 గం.లకు స్వామివారికి రథోత్సవము, రా. 8.00 గం.లకు తెప్పమహోత్సవము జరుగుతుంది.

# అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి

**119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో 97 పనులు ప్రారంభం 4 ప్రాజెక్టులు పూర్తి**
**అమరావతికి రూ.41,187.70 కోట్ల రుణ సమీకరణ**
**ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు**
**30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు**

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026



అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం అనంతరం వివిధ ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, వ్యయం, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో కీలక వివరాలను వెల్లడించారు. శాసనసభ్యులు శ్రావణ్‌కుమార్, బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

అమరావతి క్యాపిటల్ సిటీలో ఇప్పటివరకు 119 ప్రధానమౌలికవసతులప్రాజెక్టులు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. వీటిలో 113 ప్రాజెక్టులకు లెటర్ ఆఫ్ అప్రూవల్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని, వాటిలో 4 ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 93 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని వివరించారు.

అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపై మంత్రి మాట్లాడుతూ,వరల్డ్ బ్యాంక్, హడ్కో, నాబార్డ్, ఎంఎ బిఎఫ్ ఐడి ఏపీపీఎఫ్సతదితర సంస్థల ద్వారా మొత్తం రూ.41,187.70 కోట్ల రుణం సమకూర్చుకున్నామని తెలిపారు. 2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

అమరావతిలో చేపడుతున్న మొత్తం 119 పనులకు సుమారు రూ.66,802 కోట్ల వ్యయం అవుతుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న 103 పనులకు రూ.58,093 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల నిర్మాణ వ్యయం దాదాపు 25 శాతం పెరిగిందని మంత్రి వివరించారు.

రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపుల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుంచి సమీకరించిన భూమికి సంబంధించి 98 శాతం మేర రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు.మొత్తం 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం పూర్తయిందని, ప్రస్తుతం వాటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రైతులకు రూ.2,248.02 కోట్ల మేర కౌలు చెల్లించామని మంత్రి వెల్లడించారు.

29 రాజధాని గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులుఅమరావతిలోని 29 రాజధాని గ్రామాలను క్యాపిటల్ సిటీలోని ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు.

ఈ మేరకు రూ.904 కోట్లతో 29 గ్రామాల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పించనున్నట్లు వివరించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను రాజధాని నగర ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ పనులకు సంబంధించిన టెండర్లను ఆగస్టు 27న ఖరారు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులను వేగంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులు వేగవంతం

రాజధాని గ్రామాల్లో ఆర్‌అండ్‌బీ పరిధిలోని కొన్ని రోడ్ల పనులు కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమేనని మంత్రి నారాయణ తెలిపారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో చర్చించినట్లు చెప్పారు.ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులను వేగవంతం చేశామని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, రాజధాని గ్రామాల్లో సమగ్ర మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా 1/70 చట్టం కోసం గళమెత్తాలి- కొయ్యూరు మండల ఆదివాసీ జేపీసీ అధ్యక్షుడు ఎస్. అశోక్‌లాల్ఝ

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026



అల్లూరి జిల్లా కొయ్యూరు ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ విషయంలో,ప్రతీయొక్క ప్రజాప్రతినిధులు ఇకనైనా మౌనం వీడి చట్టసభల్లో ఆదివాసీ గొంతుకను బలంగా వినిపించాలని కొయ్యూరు మండల ఆదివాసీ జేపీసీ అధ్యక్షుడు ఎస్. అశోక్‌లాల్ డిమాండ్ చేశారు. ఆదివాసీల ఓట్ల కోసం, రాజకీయ పదవుల కోసం పోటీ పడేప్రతీ ఒక్క నాయకులు, అదే ఆదివాసీల హక్కుల పరిరక్షణ విషయానికి వచ్చేసరికి మౌనం వహించడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.1/70 చట్టంపై గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఆదివాసీ ప్రజల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు నెలకొన్నాయని తెలిపారు. గతంలో జీవో నంబర్-3 విషయంలో జరిగిన పరిణామాలను గుర్తుచేస్తూ ఇప్పుడు 1/70 చట్టం విషయంలో కూడా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఆదివాసీ జేపీసీలు రోడ్లపై నిరసనలు, ర్యాలీలు, బందులు చేసారరని , ఈ పరినామంలో ప్రజాప్రతినిధులు పోరాటంలో గొంతుకలై నిలవాలని, ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సుప్రీంకోర్టులో ఆదివాసీల తరఫున సమర్థవంతంగా వాదించేందుకు న్యాయవాదిని నియమించడం, న్యాయపరమైన చర్యలు చేపట్టడం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయించేలా ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై నాయకులు దృష్టి పెట్టాలని కోరారు.ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తమ రాజకీయ భేదాలను పక్కనపెట్టి, ఒక్కటై జాతి అంతటి కోసం చట్టసభల్లో 1/70 చట్టం పరిరక్షణకు గళమెత్తాలని అశోక్‌లాల్ విజ్ఞప్తి చేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అరకు ఎంపీ తనూజరాణి, ఎమ్మెల్యే రేగం మచ్చలింగం, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, మాజీ గిరిజన సంక్షేమ మంత్రివర్యులు పసుపు లేటి బాల రాజు తదితర ప్రజాప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి న్యాయస్థానంలో ఆదివాసీల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని,ఇంతకాలం రాజకీయ పార్టీలలో రకరకాల పదవులు పొందుతున్న నాయకులు అల్లూరి జిల్లా టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, మణి కుమారి, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, మాజీ జీసీసీ ఛైర్మెన్ ఏంవివి ప్రసాద్, కొట్టగుల్లి సుబ్బారావు మణి కుమారి,జనసేన పార్టీ నుంచి ఒంపూరు గంగులయ్య బిజెపి పార్టీ నుంచి కూడా కృష్ణారావులు స్పందించి ఉద్యమానికి ఊతమవ్వాలని,ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని కాలయాపన చేయడం వల్ల ప్రయోజనం లేదని అన్నారు.అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల్లో పదవులు పొందుతున్న ఆదివాసీ నాయకులు కూడా పరస్పరం విమర్శలు చేసుకోవడం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం ద్వారా కాలయాపన చేయకుండా ఆదివాసీ చట్టాలు, హక్కుల పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన, బీజేపీ తదితర పార్టీలకు చెందిన ఆదివాసీ నాయకులందరూ రాజకీయాలకు అతీతంగా ఒకే వేదికపైకి వచ్చి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.“నేను ఆదివాసీ బిడ్డను అని చెప్పుకుని రాజకీయ పదవులు పొందుతూ, ఆదివాసీల చట్టాలు, హక్కులపై మాట్లాడకపోవడం బాధాకరం. ఈ చట్టాలు, హక్కులు లేకపోతే భవిష్యత్తులో ఆదివాసీ ప్రాంతాల్లో సాధారణ వార్డు సభ్యుడి పదవికి కూడా గిరిజనేతరుల ఆధిపత్యం పెరిగే ప్రమాదం ఉంది.” అని అశోక్‌లాల్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాప్రతినిధులు పదవుల్లో ఉండటం కేవలం రాజకీయ గౌరవం కోసం కాదని, తమ సమాజ హక్కులను కాపాడేందుకు ప్రజలు ఇచ్చిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని అన్నారు. “రాజకీయాల కోసం కొట్లాడుకునే సమయం ఇది కాదు.. ఆదివాసీ హక్కుల కోసం కలిసి పోరాడాల్సిన సమయం. 1/70 చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయించేలా కృషి చేయాలి” అని ఆయన కోరారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మౌనం వీడి ఆదివాసీ సమాజం తరఫున గళమెత్తకపోతే, భవిష్యత్తులో ఆదివాసీ చట్టాలు, హక్కులపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతారా? లేక రాజకీయ స్వార్థాల కోసం హక్కులను తాకట్టు పెడతారా? ఎవరు ఆదివాసీ సమాజం కోసం పనిచేస్తున్నారు, ఎవరు రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు అన్నది ఆదివాసీ సమాజం నిశితంగా గమనిస్తుందని ఎస్. అశోక్‌లాల్

## కేతావత్ మహేష్ ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్.



ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

నేరేడుగుమ్మ మండల పరిధిలోని చిన్న మునిగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కేతావత్ మహేష్ ఇటీవల రొడ్డు ప్రమాదం లో గాయపడటంతో వారి నివాసానికి వెళ్లి కేతావత్ మహేష్ ను పరమార్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.అనంతరం వారికి ధైర్యం చెప్పిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని వారు కోరారు ఈ కార్యక్రమంలో జీవన్ భగత్,కేతావత్ మంజ్య నాయక్,హరి నాయక్,డాక్య,నాగు నాయక్,సోమా,చంటి బిక్కు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నసురుల్లాబాద్ మండల మైలారం గ్రామం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి సర్పంచ్ ఓడ్ల మహేందర్ తమ్ముడు ఓడ్ల కృష్ణ నిన్న హఠాత్తుగా గుండెపోటుకు గురై మరణించారు

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మైలారం గ్రామంకి వచ్చి ఆ కుటుంబానికి పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోడిసెల నరసింహులు గౌడ్ టేకుర్ల సాయిలు లక్ష్మణ్ పెరిక కృష్ణ శ్రీనివాస్ మోషిను అక్తర్ భూమయ్య పోశెట్టి భాస్కర్ డి సాయిలు బాబు



భీమ్ రావు పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## జగిత్యాల జిల్లాలో "సిఈఐఆర్" ద్వారా 102 మొబైల్ ఫోన్లు రికవరీ 21 లక్షల రూపాయల సెల్ ఫోన్లు ఎస్పీ అశోక్ కుమార్ బాధితుల అందజేత






ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లాలో పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను సెయిర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు రూ.21 లక్షల విలువైన 102 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

సెయిర్ పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 2024 మొబైల్ ఫోన్లు.. సుమారు రూ.4.5 కోట్ల విలువైన ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు ఎస్పీ తెలిపారు.

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే www.ceir.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సెకండ్‌హ్యాండ్ ఫోన్ కొనుగోలు చేసే ముందు IMEI నంబర్‌ను CEIRలో చెక్ చేసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని ఎస్పీ కోరారు.

మొబైల్ ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన CEIR టీమ్‌ను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు ఈ సెల్ ఫోన్ లు తిరిగి పొందిన వారు ఎస్ పి, పోలీస్ లాకు ధన్యవాదములు తెలిపారు

## పేదింటి ఆడబిడ్డల పథకం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

వేల్పూరు మండలం అంక్సాపూర్ గ్రామంలోని సర్పంచ్ తీట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

లబ్ధిదారులు బుట్టి గంగు, కొంతం లక్ష్మి, బైరి అమ్మవ్వ వాళ్ళ కు చెక్కులను ఆర్థిక సహాయకంగా అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు సునీల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం పేద మధ్యతరగతి కుటుంబలకు పెళ్లిళ్ల విషయంలోఖర్చుల భారం తగ్గుతుంది అని ఈ పథకం వారికి ఆసరాగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల శ్రీనివాస్,



ఉపసర్పంచ్ నేరెళ్ల చిన్న రాజేశ్వర్, GPOనరేందర్, సెక్రెటరీ రవికుమార్, కారోబార్ చిట్టిబాబు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మాచర్ల పట్టణ నూతన కార్యవర్గం నియామకం

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మాచర్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు విభాగ కన్వీనర్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడం లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు ఏబీవీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన



కార్యవర్గం నగర కార్యదర్శిగా కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా హేమంత్, రాహుల్,నగర ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా శంకర్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా గోపి నియమితులయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని, మాచర్ల పట్టణంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులకుజిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులకు జిల్లా ఎస్పీ విశ్వనాథ్ నచికేత్ బుధవారం అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందించారు. హత్యాయత్నం కేసు మరో మిస్సింగ్ కేసులో ఎస్సై శ్రీనివాసులు ప్రతిభ కనబరిచినందుకు అభినందిస్తూ జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాన్ని అందజేశారు



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న దీక్షలపై ప్రభుత్వం స్పందించాలి

**- తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తాం....**

**- జీవో నెం 60ని అమలపరసి,జీవో నెం 51 రద్దు చేయాలి**

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం వచ్చిన జీవో నెంబర్ 60ని పకడ్బందీగా అమలు చేసి కార్మికులపై పని భారం పెంచే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను,కార్మిక నాయకులను తక్షణమే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించలని రైతు, సీఐటీయూ సంఘల జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముందుగా రెండో రోజు దీక్షను సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్, కో కన్వీనర్ దూదిగం బసవయ్య ప్రారంభించారు.

ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల రెండు రోజు దీక్ష, సమ్మెకు వివిధ సంఘాలునాయకులు, రంగాల కార్మికులు సమ్మెకు సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు.ఈ సంద్బంగా దివ్వెల వీరయ్య మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో



న్యాయం ధర్మం నీతి ఉందని గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే సమ్మె దీక్షలు జరుగుతున్నాయని కార్మికులను పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మరియు నాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి కాంగ్రెస్ సర్కార్ కార్మిక నిరసన శిబిరాల,టెంట్ల వద్ద మద్దతు ప్రకటించి గతంలో చెప్పిన మాటలు, హామీలు, వాగ్దానాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఎండా వాన చలిలో కష్టపడి పల్లెల్లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల అత్యధికులు బడుగు బలహీన వర్గాలే కావడం వల్లే ప్రభుత్వం వివక్ష పాటిస్తుందన్నారు. జీవో నెంబర్ 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు పని భారాన్ని పెంచడం సరైంది కాదన్నారు. వేతనాలు పెంచమంటే పని భారం పెంచుతారా అని ప్రశ్నించారు.

ప్రమాదవశాత్తు కార్మికులు మరణించిన కనీస ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీస ప్రాథమిక హక్కుగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం అన్యాయమన్నారు.

కార్మికుల ప్రాథమిక హక్కులను కాల రాసి కార్పొరేట్లకు ఉపయోగపడే 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన బిజెపి సర్కార్ కు మద్దతుగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు.

కరోనా వంటి కష్టకాలాల్లో ప్రజల ప్రజలని తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి ఆదుకున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం సరైనది కాదన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిపి సీఐటీయూ ని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తు కార్యచరణ రూపొందించి మరింత ఉధృతంగా పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరిస్తూ దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, కలపాల రవీంద్ర షేక్ నాగుల్ మీరా,బీ శ్రీనివాసరావు,నంద్రు సుధారాణి,శ్రీను,రుక్మిణి సుజాత,విజయలక్ష్మి, కోటమ్మ, హైమవతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

విద్యార్థులు చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, మంచి స్నేహితులను ఎంచుకోవాలని మాచర్ల పట్టణ సీఐ ఎస్.కె. నజీర్ బేగ్ సూచించారు. చక్రధర్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ నజీర్ బేగ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి, మంచి మిత్రులతో స్నేహం చేయాలన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.

మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రతి విద్యార్థి తెలుసుకుని వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని



అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ కష్టపడి చదివిఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధించిన విధంగా విద్యార్థులు ధైర్యాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలో కొంతకాలం కష్టపడి చదివి, మంచి విలువలను అలవర్చుకుంటే జీవితానికి బంగారు బాట వేసుకోవచ్చని తెలిపారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ప్రభుదాసు, కళాశాల ప్రిన్సిపాల్ కే. సాయి మార్కోండారెడ్డి, డైరెక్టర్ ఎం.మహేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు జక్కా గురవయ్య, ఎన్.ఎఫ్.ఎస్. రాణి ప్రసన్న, కుర్రి పవనేశ్వర్‌రెడ్డి, రాజ్యలక్ష్మి,నదియా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం సీఐ ఎస్.కె. నజీర్ బేగ్‌ను సన్మానించారు.

## ప్రశ్నించే పాత్రికేయుడిని ఎందుకు ప్రశ్నిస్తున్నారు..?

**- ప్రజల సమస్యపై ప్రశ్నకు సమాధానం చెప్పాలి.**

**- ప్రశ్నించిన గొంతును లక్ష్యంగా చేసుకోవడం ఎందుకు?**

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ఆలూరు నియోజకవర్గం ప్రత్యేక విశ్లేషణ

ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడం పాత్రికేయుడి ప్రధాన బాధ్యత. గ్రామంలో తాగునీరు లేకపోయినా, రోడ్డు సమస్య ఉన్నా, రైతు ఇబ్బందుల్లో ఉన్నా, యువతకు ఉపాధి లేకపోయినా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరకపోయినా.. వాటిపై ప్రశ్నించడం ఎవరి మీద వ్యక్తిగత కక్ష కాదు. అది ప్రజల తరఫున అడిగే ప్రశ్న. అయితే ప్రజా సమస్యపై ఒక పాత్రికేయుడు సూటిగా ప్రశ్నిస్తే, ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఈ వార్త ఎవరి గురించి?" ఎందుకు ఇలా రాశారు?ఎవరిని ఉద్దేశించి రాశారు? అనే చర్చ మొదలవడం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన పరిణామమా? అన్నది ఆలోచించాల్సిన విషయం.

వార్తలో వాస్తవం ఉంటే దానికి సమాధానం ఇవ్వాలి. వాస్తవం తప్పు అయితే ఆధారాలతో ఖండించాలి. కానీ ప్రశ్నించిన పాత్రికేయుడిపై పరోక్షంగా చర్చలు జరపడం, వార్త వెనుక రాజకీయ ఉద్దేశాలు వెతకడం వల్ల ప్రజల సమస్య మాత్రం పరిష్కారం కాదు.

ప్రశ్నకు సమాధానం చెప్పడం కంటే ప్రశ్నించిన వ్యక్తిని ప్రశ్నించడం ఎందుకు?

ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి. సర్పంచ్ అయినా, ఎంపీపీ అయినా, జడ్పీటీసీ అయినా, ఎమ్మెల్యే అయినా.. పదవి అనేది ప్రజల నుంచి వచ్చిన బాధ్యత. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమైన బాధ్యత. పాత్రికేయుడు ఆ ప్రశ్నను ప్రజల తరఫున మరింత బలంగా ముందుకు తీసుకెళ్లడం



మాత్రమే చేస్తాడు.

ఒక వార్త అధికార పార్టీకి అసౌకర్యంగా అనిపించవచ్చు. మరో వార్త ప్రతిపక్షానికి అసౌకర్యంగా అనిపించవచ్చు. కానీ వార్త ఏ పార్టీకి సౌకర్యంగా ఉండాలి అనే నిబంధన లేదు; వార్త ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి అనేదే అసలు ప్రమాణం.

రాజకీయ నాయకులు పార్టీలు మార్చవచ్చు. పదవులు మారవచ్చు. ప్రభుత్వాలు మారవచ్చు. అవసరమైతే మరో నియోజకవర్గానికి వెళ్లి ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. కానీ గ్రామ ప్రజలు మాత్రం తమ ఊరిని వదిలి ఎక్కడికి వెళ్లలేరు. అందుకే వారి సమస్యలను నిరంతరం ప్రశ్నించే గొంతు అవసరం.

కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు ప్రజలను కులాలు, వర్గాలు, పార్టీల పేరుతో విడదీసి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు రాజకీయ నాయకుల పావులుగా మారకూడదు. అదే సమయంలో పాత్రికేయుడిని కూడా ఏ రాజకీయ వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్ర వేయకూడదు.

ఒక పాత్రికేయుడి ప్రశ్న నచ్చకపోతే సమాధానం ఇవ్వాలి. వార్తలో వాస్తవం తప్పు అయితే ఆధారాలతో ఖండించాలి. ప్రజలకు నష్టం కలిగించే అంశం ఉంటే దాన్ని సరిదిద్దాలి. కానీ ప్రశ్నించిన వ్యక్తిపై చర్చ జరపడం ద్వారా ప్రశ్న మాయం కాదు.

ఇక్కడ పాత్రికేయుడికీ బాధ్యత ఉంది. ఎవరి మీద వ్యక్తిగత కక్షతోనూ వార్త రాయకూడదు. నిర్ధారణ లేని ఆరోపణలను నిజాలుగా చూపకూడదు. ఒక పార్టీకి అనుకూలంగా,మరోపార్టీకివ్యతిరేకంగావ్యవహరించకూడదు. వాస్తవం, ఆధారం, ప్రజా ప్రయోజనం ఈ మూడు ఆధారాలపైనే వార్త నిలబడాలి.

అందుకే ప్రజలకు కూడా ఒక విజ్ఞప్తి. ఏ వార్త వచ్చినా ఆలోచించి చదవండి. ఎవరి మాటలకైనా వెంటనే ప్రభావితం కాకండి. వార్తలో ఉన్న వాస్తవాలను పరిశీలించండి. మీ గ్రామానికి, మీ కుటుంబానికి, మీ పిల్లల భవిష్యత్తుకు ఏది మంచిదో ఆలోచించండి.

అధికారం ఎవరిదైనా.. పార్టీ ఏదైనా.. ప్రశ్న మాత్రం ప్రజల తరఫునే.

ప్రశ్నించడం ఎవరి మీద యుద్ధం కాదు. సమాధానం కోరడం ఎవరి మీద కక్ష కాదు. ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకురావడం పాత్రికేయుడి బాధ్యత.

ప్రశ్నించే గొంతును బలహీనపరిస్తే నష్టపోయేది పాత్రికేయుడు కాదు.. చివరికి ప్రజలే.

అందుకే ఆలూరు నియోజకవర్గంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఒక విషయం గుర్తుంచుకోవాలి:

ప్రశ్నించిన పాత్రికేయుడిని చూడకండి.. అతను అడిగిన ప్రజా సమస్యను చూడండి.

ప్రజా సమస్యకు సమాధానం ఉంటే చెప్పండి.

తప్పు ఉంటే ఆధారాలతో ఖండించండి.

పరిష్కారం అవసరమైతే పరిష్కరించండి.

ఇదే ప్రజాస్వామ్యం. ఇదే బాధ్యతాయుతమైన రాజకీయ సంస్కృతి. ఇదే నిజమైన పాత్రికేయ ధర్మం.

మన గ్రామం.. మన ఊరు.. మన ఐకమత్యం.. ఇదే మన బలం.

## ఒంటిమిట్ట కోదండ రామాలయం అభివృద్ధి పనులను పరిశీలన చేసిన టీటీడీ జేఈవోఏ డాక్టర్ ఏ శరత్

ట్రై నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని బుధవారం టీ టీ డి జేఈవో డాక్టర్ ఏ శరత్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులైన క్యూలైన్లు, పోటు, యాగశాల, ప్రసాదాల పంపిణీ తదితర భక్తుల సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం టీటీడీ నిర్మించనున్న 100 గదుల వసతి సముదాయం కోసం కేటాయించనున్న స్థలాన్ని, కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సీఈ మనోహరం, డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, ఈఈ సుమతి, డిప్యూటీ ఈఈ నాగరాజు,ఆలయఏఈవోఎన్. రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ఈశ్వర్ రెడ్డి, మోహన్ బాబు, ఆలయ అర్చకులు తదితరులు



ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,ఆగస్టు , 20, 2026

www.trinetnews.com

# తెలంగాణా మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వైసిపి నేతలు అరెస్ట్ చేసిన నాగార్జునసాగర్..విజయపురి సౌత్ సూభిన్స్పెక్టర్ గిరిబాబు

**- మాచర్ల మండలం నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర పోలీస్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం పోలీసలు తనిఖీలు నిర్వహించారు. పోలీస్ లా కళ్ళు గప్పి**



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

తెలంగాణా మద్యాన్ని ఏపీ లోకి అక్రమంగా తరలిస్తున్న ఇరువురు వైసిపి నేతలను అదుపులోకి తీసుకున్నట్లు విజయపురి సౌత్ ఎస్ ఐ గిరిబాబు తెలిపారు.

వైసీపీ నేతల కారులో 11 లీటర్ల తెలంగాణామద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రెంటచింతలకు చెందిన వైసీపీ నేతలు పూజల వెంకట్రామయ్య, వెంకటేశ్వర్లును అరెస్టు చేసినట్లు వివరించారు.

వైసీపీ నేతలతో పాటు అక్రమ మద్యాన్ని నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# చిలకలూరిపేటలో కోర్టు భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సంజన సింహా



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

చిలకలూరిపేటలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సంజన సింహా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టారు.

ఈ పరిశీలనలో ఎస్ఈ (నీటిపారుదల శాఖ), నరసరావుపేట ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ మరియు చిలకలూరిపేట తహసీల్దార్లు పాల్గొన్నారు. కోర్టు భవన నిర్మాణానికి ఈ స్థలం ఎంతవరకు అనుకూలంగా ఉంటుంది, భవిష్యత్తు అవసరాలకు తగిన వసతులు కల్పించడానికి ఉన్న అవకాశాలపై అధికారులు చర్చించారు. స్థలంలో ఎలాంటి సాంకేతిక లేదా న్యాయపరమైన అడ్డంకులు లేకుండా అన్ని కోణాల్లోనూ పరిశీలన జరిపి తగిన నివేదికను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026



బుధవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, , మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ గర్భిణీల ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్‌ను వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నివారించగల అబార్షన్లు జరగకుండా అవసరమైన అవగాహన, వైద్య సేవలు మరియు పర్యవేక్షణ చేపట్టాలని, 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను వంద శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టి, వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఫైలేరియా బాధితులు అర్హత మేరకు పెన్షన్‌కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, అవసరమైన సహాయాన్ని అందించాలని అన్నారు.

నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్‌ను వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రాల్లో నిర్ణీత సమయపాలన పాటిస్తూ, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రమీలారావు, డా. సుధీర్‌రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు శివ, అర్జున్, ప్రాథమిక వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లకు ఆరుగురు విద్యార్థుల ఎంపిక -వి.నాగ రవీంద్ర(మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్)



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉపకార వేతనము ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఏపీ మోడల్ స్కూల్ నుండి ఆరుగురు విద్యార్థులు ఏ.పూజ వైష్ణవి, పి.జాయ్ స్టెల్లా, బి.పవన్ కళ్యాణ్, పి.లక్ష్మీ నారాయణ, ఎల్.రాజ వర్ధన్, ఎం.ప్రేమ రాజు లు ఎంపిక కావడం జరిగిందనీ ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర తెలియజేశారు.

ఈ విజయానికి సహకరించిన విద్యార్థులను, తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను కళాశాల ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక కాపాడిన విద్యార్థులకు 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరము 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి కష్టపడి చదివితే, ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించవచ్చని ప్రిన్సిపాల్-వి.నాగ రవీంద్ర తెలియజేశారు.

పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభిమాని



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నకేర కంటి కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఓ అభిమాని ముందుకు సాగుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ప్రజల సమస్యలపై స్పందించే తీరుతో స్ఫూర్తి పొందిన ఆయన, సమాజానికి తనవంతు సహాయం అందించాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల కిస్టాపురం గ్రామంలో అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం సహాయం చేస్తూ... ఆ గ్రామానికి చెందిన నకేర కంటి ముత్తయ్య, నకేర కంటి వంశీ, స్వప్న, భూలక్ష్మీ అకాలమరణానికి చింతిస్తూ వారిచిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలకు తన వంతుగా సహాయం చేస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడం, అవసరమైన

వారికి సహాయం చేయడం, యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు నకేర కంటి కళ్యాణ్ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడమే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు.పవన్ కళ్యాణ్ చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అభిమానం మాటల్లో కాకుండా సేవా రూపంలో చూపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ అభిమాని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, దినేష్, రాజు, శివ , జోసఫ్,స్వామి తేజ్,కిరణ్, కిషోర్ సన్నీ, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి మండలానికి రాజకీయ పోరాటం కాదు. ప్రజలకు జీవనోపాధి కావాలి.

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026



ఆలూరు నియోజకవర్గంలో వర్షాభావం వెంటాడుతున్న వేళ రైతుకు సాగునీరు, కూలీలకు జీవన ఉపాధి, పశువులకు మేత వంటి పరిస్థితిపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి.

ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలో రాజకీయ పరిణామాలపై చర్చ జరుగుతున్న వేళ, మరోవైపు ప్రజల ముందున్న అసలు సమస్యలను మాత్రం ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

వర్షాలు లేకపోవడం, వ్యవసాయంపై ప్రభావం, పశువులకు మేత కొరత, ఎల్ఎల్‌సీ కాలువకు నీరు అందకపోవడం, ఉపాధి అవకాశాలపై అనిశ్చితి.

ఇలాంటి పరిస్థితుల్లో చిప్పగిరి మండల ప్రజలకు కావాల్సింది రాజకీయ పోరాటం కాదు ప్రజల కు జీవనోపాధిపై భరోసా కావాలి.

వర్షాభావం తో రైతు పరిస్థితి ఏమిటి?సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే రైతుల్లో ఆందోళన నెలకొంది.

పంటలు సాగు చేయాలంటే నీరుకావాలి.పశువులను పోషించాలంటే మేత కావాలి.కుటుంబాన్ని నడపాలంటే ఉపాధి కావాలి.వర్షాలు అనుకూలించని పరిస్థితుల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, మేత లేని పశుపోషక కుటుంబాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**పశువులకుమేతకొరతపై ప్రభుత్వం ఏం చేస్తుంది?**

వర్షాభావ ప్రభావంతో పచ్చిమేత అందుబాటులో లేకపోతే పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

పశువులకు మేత అందించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?అవసరమైన చోట పశుగ్రాసం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందా?

ప్రజలకు ఈ విషయాల్లో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులపై ఉంది.

ఎల్ఎల్‌సీ కాలువకు నీరు ఎప్పుడు వస్తుంది?చిప్పగిరి మండల రైతులకు సాగునీరు విషయంలో ఎల్ఎల్‌సీ కాలువ ఎంతో కీలకం.

వర్షాలు అనుకూలించని సమయంలో కాలువ నీరే రైతులకు శరణ్యం, రైతుకు కాలువనీరు మరింత ఆశగా మారుతుంది.

అయితే ఇప్పటివరకు ఎల్ఎల్‌సీ కాలువకు నీరు అందని పరిస్థితిపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజల తరఫున ప్రశ్నలు సూటిగా ఉన్నాయి.

ఎల్ఎల్‌సీకి నీరు ఎప్పుడు వస్తుంది?చిప్పగిరి మండల ఆయకట్టుకు నీరు ఎప్పుడు చేరుతుంది?రైతుల సాగుకు నీటి భరోసా ఎప్పుడు కల్పిస్తారు?

ప్రకటనల కంటే రైతు పొలానికి చేరే నీరే అత్యంత అసలు భరోసా. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి.

టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం,ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సమస్యలపై పోటీ పెరగాలని చిప్పగిరి మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఎవరు ఎక్కువగా రాజకీయాలు చేస్తారన్నది కాదు ముఖ్యం,ఎవరు ఎక్కువగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నదే ప్రజలకు ముఖ్యం. వర్షాభావం ఉన్నప్పుడు రైతు పక్కన నిలబడటం, పశు పోషకులకు భరోసా ఇవ్వడం, సాగునీటి సమస్యపై అధికారులను ప్రశ్నించడం, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం ఇవే ప్రజలకు అవసరమైన జీవన రాజకీయాలు.

ఒక పాత్రికేయుడిగా రాజకీయ పరిణామాలను మాత్రమే రాయడం కాదు.

ప్రజల కష్టాలను వెలుగులోకి తీసుకురావడం, అధికారులను ప్రశ్నించడం, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, పరిష్కారం కోసం ప్రజల గొంతుకగా నిలబడడం కూడా నా బాధ్యతగా భావిస్తున్నాను.

అందుకే చిప్పగిరి మండల ప్రజల తరఫున ఒక విజ్ఞప్తి.

రాజకీయ పోరాటాలు పక్కన పెట్టండి.

ప్రజల సమస్యలపై పోరాడండి.

రైతుకు సాగు నీరు కావాలి.పశువులకు మేత కావాలి.కూలీకి ఉపాధి కావాలి.ప్రజలకు తాగునీరు కావాలి.యువతకు భవిష్యత్తుపై భరోసా కావాలి.

ప్రజల ప్రశ్న ఒక్కటే!

చిప్పగిరి మండలానికి రాజకీయ పోరాటం కాదు. ప్రజలకు జీవనోపాధి భరోసా ఎప్పుడు ఇస్తారని మీ పాత్రికేయుడు ఓబి. రంగస్వామి యాదవ్

ప్రజల పక్షాన వాస్తవాల ను అడుగుతున్నారు.

# స్వర్ణ గ్రామ వార్డు పంచాయతీ పోర్టల్ వైఫల్యం 10ఐ20 డిఫాల్ట్ కొలతలతో నిలిచిపోయిన ఇండ్ల అమ్మకాలు.



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

ఆలూరు పంచాయతీ విడ్డూరం డమ్మీ కొలతలు, నిలచిపోయిన ఇండ్ల రిజిస్ట్రేషన్లు!

స్వర్ణ గ్రామ వార్డు పంచాయతీ పోర్టల్ లో లోపాలపై నిరసన వెల్లువెత్తుతున్న వైనం

వెబ్‌సైట్‌లో కొలతలు, సరిహద్దుల ఎడిట్ ఆప్షన్ లేక పన్ను చెల్లింపుదారుల అవస్థలు

ఆలూరు పంచాయతీ పరిధిలో ప్రభుత్వ 'స్వర్ణ పంచాయతీ' ఆన్‌లైన్ పోర్టల్ లోపాలు ఇండ్ల యజమానులకు శాపంగా మారాయి. పంచాయతీ రికార్డుల్లోనూ, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లోనూ అనేక ఇండ్లకు సంబంధించిన కొలతలు వాస్తవ నిర్మాణానికి భిన్నంగా డిఫాల్ట్‌గా 10ఐ20 అడుగులుగా నమోదై ఉండటం, అలాగే ఆస్తికి సంబంధించిన నాలుగు వైపుల సరిహద్దుల వివరాలు అసలు నమోదు కాకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

పన్ను కడితే 'నో ఎడిట్'.. సవరణలకు కుదరని వీలు!

వాస్తవ ఇంటి నిర్మాణ విస్తీర్ణానికి అనుగుణంగా ఆన్‌లైన్ డేటాను సవరించడానికి సరిహద్దు వివరాలను నమోదు చేయడానికి బాధితులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా విడ్డూరమైన పరిస్థితి ఎదురవుతోంది.

క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లించిన యజమానులకు వెబ్‌సైట్‌లో 'నో ఎడిట్ ఆప్షన్' అని వస్తోంది.

దీనిపై పంచాయతీ సెక్రటరీ ఎస్. జిలాన్ బాషాను ప్రశ్నించగా పన్నులు చెల్లించిన ఖాతాలకు వెబ్‌సైట్‌లో డేటా సవరణ చేసుకునే వీలు లేదు. కానీ పన్నులు చెల్లించకుండా బకాయిలు ఉన్నవారికి మాత్రం సైట్‌లో ఎడిట్ ఆప్షన్ ఓపెన్ అవుతోంది" అని చెప్పడం గమనార్హం. పన్నులు కట్టి నిజాయితీగా ఉన్నందుకే తమ ఇండ్ల నిజమైన కొలతలు (10ఐ20 స్థానంలో అసలు కొలతలు) మరియు సరిహద్దులు అప్‌డేట్ కావడం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్‌కు బౌండరీలు, అసలు కొలతలు తప్పనిసరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇండ్ల 'సేల్ రిజిస్ట్రేషన్' చేయాలంటే పక్కాగా స్వర్ణ పంచాయతీ ఆన్‌లైన్ రికార్డుల్లో ఖచ్చితమైన కొలతలు, సరిహద్దులు నమోదు కావడం నిబంధన. అయితే, పంచాయతీ సైట్‌లో డిఫాల్ట్‌గా నమోదైన 10ఐ20 కొలతలతోనూ, సరిహద్దు వివరాలు లేకపోవడం వల్లనూ సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్లను నిరాకరించి అప్లికేషన్లను వెనక్కి పంపుతున్నారు.

**బాధితుల ప్రధాన ఆరోపణ:**

మా ఇండ్ల అసలు కొలతలకు, సైట్‌లో ఉన్న 10ఐ20 కొలతలకు అసలు సంబంధమే లేదు. సరిహద్దు వివరాలు కూడా ఎంటర్ చేయలేదు. వాటిని సరిచేసుకుందామంటే పన్ను కట్టినందుకు పోర్టల్ లాక్ అయిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, పోర్టల్ సాంకేతిక లోపాల వల్ల మూడు నెలలుగా ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

**ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి**

పంచాయతీ కార్యాలయం మరియు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో పాటు, స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఉన్న ఈ తీవ్ర సాంకేతిక లోపాన్ని ఉన్నతాధికారులు తక్షణమే పరిశీలించాలి. పన్ను చెల్లించిన ఖాతాలకు కూడా 'ఎడిట్/మ్యుటేషన్' ఆప్షన్లు పునరుద్ధరించి, 10ఐ20 గా ఉన్న డమ్మీ కొలతల స్థానంలో అసలు కొలతలు, సరిహద్దుల నమోదుకు వెసులుబాటు కల్పించాలని ఆలూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కళా కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ డాగూరేకు ఘన నివాళులు

ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026





ఎల్లారెడ్డిపేట మండలంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ దాగూరే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,

ఎల్లారెడ్డిపేట మండల కళా కెమెరా క్లబ్ మండల అధ్యక్షులు మహమ్మద్ అజీముద్దీన్ ఆధ్వర్యంలో ఇవాళ వరల్డ్ ఫోటోగ్రఫీ187వ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని లాస్య ఫోటో స్టూడియో ముందు తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సీఐ ఓ వెంకటేష్ ను సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పిలుపుమేరకు జెండా ఆవిష్కరణ జరపడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంజర్ల తిరుపతి యాదవ్, మండల నాయకులు ఫక్రుద్దీన్, కుబేర స్వామి, షాదుల్, నాగుల శ్రీధర్, చాడ శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి, పాలోజీ శంకర్, బంటి, హరీష్, రాజు, నరసింహ చారి, శివ, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ డాగూరేకు ఘన నివాళిఅర్పించారు,

# పాములపాడు డి.నారాయణ రెడ్డి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి.



ట్రై నెట్ న్యూస్, 19 ఆగస్టు 2026

మండల కేంద్రమైన పాములపాడులోని, డి నారాయణ రెడ్డి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలనికరస్పాండెంట్ దుగ్గెంపూడి.నారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

**ఈ సందర్భంగా కరస్పాండెంట్ డి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ**

డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అన్నారు.

కనుక మా కళాశాలలో బి.ఎ. హానర్స్ (హిస్టరీ), బి.ఎ. హానర్స్ (స్పెషల్ ఉర్దూ), బీకాం హానర్స్ (కంప్యూటర్ అప్లికేషన్), బీఎస్సీ హానర్స్ (బాటని), బీఎస్సీ హానర్స్ ఎమ్.ఎల్.టి (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), బిఎస్సి హానర్స్ (కంప్యూటర్ సైన్స్) డిగ్రీ కోర్సులకు రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులు ఎవరైనా సరే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మా డిగ్రీ కాలేజీ రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అని అన్నారు. కనుక ఆసక్తి ఉన్న విద్యార్థులు పాములపాడులోని, ఆత్మకూరు వైపు ఉన్న, కే.జీ.రోడ్డు ప్రక్కన మా డిగ్రీ కళాశాలకు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

మరిన్ని వివరాలకు కరస్పాండెంట్-944 100 0034, 9441000035 నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చు అన్నారు.

# నర్సంపేటలో బీఆర్ఎస్ బంద్

## పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపుపై నిరసనల వెల్లువ

ట్రైన్ ఎట్ న్యూస్ 19 ఆగస్టు 2026

వరంగల్ జిల్లా నర్సంపేటలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు, గద్దె కూల్చివేతకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు నర్సంపేటడివిజన్‌బంద్‌క పిలుపునిచ్చాయి. బంద్‌కుప్రజలు,వ్యాపారులు, విద్యాసంస్థలు స్పందించడంతో పలు ప్రాంతాల్లో దుకాణాలు మూతపడ్డాయి.

**అర్ధరాత్రి విగ్రహం తొలగింపు**

నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలోని ప్రైవేటు స్థలంలో ఇటీవల పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అయితే అనుమతులు లేవని, స్థలానికి సంబంధించిన నిబంధనలు పాటించలేదని అధికారులు పేర్కొంటూ విగ్రహంతో పాటు గద్దెను కూడా అర్ధరాత్రి తొలగించారు.

విగ్రహం తొలగింపు విషయం వెలుగులోకి రావడంతోబీఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడివిగ్రహాన్నిఅర్ధరాత్రితొలగించడం అన్యాయమని వారు ఆరోపించారు.

**బంద్‌కు బీఆర్ఎస్ పిలుపు**

విగ్రహం తొలగింపును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకత్వం నర్సంపేట డివిజన్ బంద్‌కు పిలుపునిచ్చింది. బంద్ నేపథ్యంలో నర్సంపేటతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి.నర్సంపేటతో పాటు పరిసర మండలాల్లోకూడానిరసనలుచోటుచేసుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వంపై, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**రాజకీయంగా వేడెక్కిన నర్సంపేట**

పెద్దిసుదర్శన్‌రెడ్డిమృతితోఇప్పటికేనర్సంపేటరాజకీయాల్లోభావోద్వేగ వాతావరణం నెలకొంది. జూలై 31న ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, ప్రజలు నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమంలోనూ, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలోనూ పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని వివిధ వర్గాలు పేర్కొన్నాయి. నర్సంపేట వైద్య కళాశాల ఏర్పాటుకు ఆయన కృషి చేశారని కూడా స్థానికంగా గుర్తుచేస్తున్నారు.

**విగ్రహం ఏర్పాటు చుట్టూ వివాదం**

పెద్దిసుదర్శన్‌రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆగస్టు 10న వైద్య కళాశాల సమీపంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు వార్తలు వచ్చాయి. అనుమతుల అంశంపై అధికారులుఅభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. అనంతరం విగ్రహ గద్దెను తొలగించడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకుదిగాయి.బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఇది కేవలం అనుమతుల సమస్య కాదని, తమ పార్టీ నాయకుడి పట్ల



ప్రభుత్వంకక్షసాధింపుధోరణితోవ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. అధికార పక్షం మాత్రం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

**భారీ పోలీసు బందోబస్తు**

బంద్ నేపథ్యంలో నర్సంపేట పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. గతంలోనే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించినట్లు వార్తలు వచ్చాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు.

**ప్రజల్లో చర్చ**

విగ్రహాల ఏర్పాటు, తొలగింపు అంశం రాజకీయ వివాదంగా మారడం పట్ల ప్రజల్లోభిన్నాభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. ప్రజా నాయకుల జ్ఞాపకాలను గౌరవించడంతో పాటు ప్రభుత్వ భూములు, ప్రైవేటు స్థలాలు, ప్రజా ప్రదేశాల్లోవిగ్రహాలఏర్పాటు కుసంబంధించిన నిబంధనలు కూడా పాటించాల్సిన అవసరం ఉందనిపలువురుఅభిప్రాయపడుతున్నారు.రాజకీయ విభేదాలు ప్రజా శాంతికి దూరంగా ఉండాలి

నర్సంపేటలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి రాజకీయ ఉద్రిక్తతకు దారితీయకుండా అన్ని రాజకీయ పార్టీలు సంయమనం పాటించాల్సినఅవసరంఉంది.నాయకులపై అభిమానాన్ని వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఆందోళనలు, ఘర్షణలు జరగకుండా చూడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపైనా, అధికార యంత్రాంగంపైనా ఉంది.

పెద్ది సుదర్శన్‌రెడ్డి వంటి ప్రజా జీవితంలో ఉన్న నాయకుల సేవలను గౌరవించే విధంగావివాదానికిశాంతియుత పరిష్కారం కనుగొనాలని ప్రజలు కోరుతున్నారు.

నర్సంపేటలో పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ బంద్, నిరసనలు, పోలీసుల ముందస్తు చర్యలతో నర్సంపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈ వివాదానికి ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకత్వం చర్చల ద్వారా పరిష్కారం కనుగొని, నర్సంపేటలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# నల్గొండ జిల్లాలో పాఠశాల ప్రిన్సిపాల్ దారుణ హత్య

**27 కత్తిపోట్లతో కల్లు రూపారెడ్డి హతం.. నిందితుల కోసం పోలీసుల ముమ్మర దర్యాప్తు.**

ట్రైన్ ఎట్ న్యూస్ 19 ఆగస్టు 2026

నల్గొండ జిల్లాలో జరిగిన పాఠశాల ప్రిన్సిపాల్ దారుణ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జేబీ కాలనీలో నాగార్జున గ్రామర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ కల్లు రూపారెడ్డి (48) తన నివాసంలోనే అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆగస్టు 12న జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనకు దారితీసింది. ఆమె శరీరంపై సుమారు 27 కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఇంట్లోనే ఘోరం**

పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం రూపారెడ్డి తన భర్త రాజేందర్‌రెడ్డితో కలిసి కొండమల్లేపల్లిలోని తమ నివాసంలో ఉండేవారు. వారి కుమారుడు హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. భర్తకు హైదరాబాద్‌లో పని ఉండటంతో కుటుంబం తరచూ హైదరాబాద్‌కు వెళ్లి వస్తుండేది.

ఘటనకు ముందు రూపారెడ్డి హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లికి వచ్చి పాఠశాలలో విధులకు హాజరయ్యారు. మంగళవారం సాయంత్రం వరకు పాఠశాలలో ఉన్న ఆమె అనంతరం తన ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఆమె పాఠశాలకు రాకపోవడం, ఫోన్‌కు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది.

**తలుపులు మూసి ఉండటంతో అనుమానం**

రూపారెడ్డికి ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో భర్త ఇంటి వద్ద ఉన్న అద్దెదారులను సంప్రదించినట్లు సమాచారం. వారు ఇంటికి వెళ్లి చూడగా తలుపులు మూసి ఉండటంతో అనుమానం వచ్చింది.స్థానిక పోలీసుల సహాయంతో ఇంటి వెనుక భాగం నుంచి పరిశీలించగా రూపారెడ్డి రక్తపు మడుగులో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

**ఘటనా స్థలంలో ఆధారాల సేకరణ**

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని నిఘా కెమెరాల దృశ్యాలను కూడా పరిశీలించారు.

ఈ కేసును పోలీసులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది, పరిచయస్తులు, స్థానికులను విచారించారు.

**దొంగతనం కోసమే హత్య జరిగిందా?**

ప్రారంభ దర్యాప్తులో ఇంట్లోని నగదు, విలువైన వస్తువులు మాయం కాలేదని పోలీసులు గుర్తించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేవలం దోపిడీ కోసమే ఈ హత్య జరిగిందా అనే అనుమానాలకు తావులేదని, ఇతర కారణాలను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత విభేదాలు, పాత పరిచయాలు తదితర కోణాల్లో విచారణ కొనసాగింది.

అయితే హత్యకు అసలు కారణం ఏమిటన్నది దర్యాప్తు పూర్తయ్యే వరకు ఖచ్చితంగా చెప్పలేమని అధికారులు స్పష్టం చేశారు.

**సీసీ కెమెరాలపై ప్రత్యేక దృష్టి**

ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని కెమెరా దృశ్యాలను సేకరించారు.ఒక అనుమానిత వ్యక్తి ముఖానికి ముసుగు ధరించి, చేతులకు గ్లౌజులు వేసుకుని ఇంటి పరిసరాల్లోకి వచ్చినట్లు దర్యాప్తు అధికారులు పరిశీలించినట్లు వార్తలు వెలువడ్డాయి. అతని కదలికలను గుర్తించి నిందితుడి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు.

**పాఠశాల విద్యార్థులు, సిబ్బంది వివరాల పరిశీలన**

రూపారెడ్డి ప్రిన్సిపాల్‌గా, డైరెక్టర్‌గా పనిచేసిన పాఠశాల నేపథ్యంలో కూడా పోలీసులు దర్యాప్తు సాగించారు. పాఠశాల



సిబ్బంది, భాగస్వాములు, పాత విద్యార్థులు, ఆమెకు పరిచయం ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించినట్లు సమాచారం.

పాఠశాలలో గతంలో చదువుకున్న విద్యార్థుల వివరాలను కూడా పరిశీలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ కోణంలో దర్యాప్తు కొనసాగడానికి కారణం, హత్య వెనుక బాధితురాలికి పరిచయమైన వ్యక్తి ఉండే అవకాశం ఉందన్న అనుమానాలను పోలీసులు పరిశీలించడమే.

**అనేక మంది అనుమానితుల విచారణ**

కేసులో పోలీసులు పెద్ద సంఖ్యలో అనుమానితులను విచారించినట్లు తాజా వార్తలు వెల్లడిస్తున్నాయి. ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి ఆధారాలను సేకరించడంతో పాటు ఫోన్ కాల్ వివరాలు, సీసీ కెమెరా దృశ్యాలు, పరిచయాల వివరాలను పరిశీలించారు.

హత్యకు దారితీసిన అసలు కారణాన్ని వెలికి తీసేందుకు పోలీసులు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నారు.

**విద్యావేత్తగా సేవలు**

కల్లు రూపారెడ్డి ఒక పాఠశాల ప్రిన్సిపాల్‌గా మాత్రమే కాకుండా పాఠశాల డైరెక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల నిర్వహణకు ఆమె అందించిన సేవలను స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు.

పాఠశాల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఇలా దారుణంగా హత్యకు గురికావడం విద్యా రంగంలోనూ ఆందోళన కలిగించింది.

**నల్గొండ జిల్లాలో భయాందోళన**

పట్టణ ప్రాంతంలోనే ఒక మహిళా విద్యావేత్త తన ఇంట్లో హత్యకు గురికావడం స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ముఖ్యంగా మహిళల భద్రత, నివాస ప్రాంతాల్లో నిఘా, రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజల్లో చర్చ మొదలైంది.

పోలీసులు నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**నేరస్తులకు శిక్ష పడాలి**

ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. హత్యకు పాల్పడిన వారిని ఆధారాలతో గుర్తించి చట్టం ముందు నిలబెట్టి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలి.

అదే సమయంలో దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి ఊహాగానాలను నిజాలుగా ప్రచారం చేయకుండా ప్రజలు సంయమనం పాటించాలి. నిందితులుగా ఎవరి పేర్లు అధికారికంగా ప్రకటించబడకముందు వారిపై ఆరోపణలు చేయడం సరికాదు.

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో కల్లు రూపారెడ్డి హత్య ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. విద్యా రంగంలో పనిచేస్తున్న ఒక మహిళ తన నివాసంలోనే హత్యకు గురికావడం కలవరపరిచే అంశం.

27 కత్తిపోట్లతో జరిగిన ఈ దారుణం వెనుక అసలు కారణం ఏమిటి? హత్యకు పాల్పడింది ఎవరు? బాధితురాలికి తెలిసిన వారే ఈ ఘటనకు పాల్పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తులోనే సమాధానాలు లభించాల్సి ఉంది.

ప్రత్యేక పోలీసు బృందాలు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్న నేపథ్యంలో త్వరలోనే ఈ హత్య మిస్టరీకి తెరపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనతో తెలంగాణలో కొత్త చర్చ

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

హైదరాబాద్: తెలంగాణ చరిత్రలో వీరత్వానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రజల చరిత్ర, సంస్కృతి, సామాజిక ఉద్యమాల్లో విశిష్ట స్థానం కలిగిన పాపన్న గౌడ్‌కు సముచిత గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంత చరిత్రలో ప్రముఖ యోధుడిగా గుర్తింపు పొందారు. సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. అణగారిన వర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా పరిగణిస్తారు.

ట్యాంక్‌బండ్‌పై విగ్రహానికి ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్ ట్యాంక్‌బండ్ ఇప్పటికే తెలంగాణ, తెలుగు సంస్కృతి, చరిత్రలో ప్రముఖుల విగ్రహాలకు నిలయంగా ఉంది. వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన మహనీయుల విగ్రహాలు అక్కడ ప్రజలకు కనిపిస్తూ వారి సేవలను గుర్తు చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. పాపన్న చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో ఈ విగ్రహం ఒక చారిత్రక గుర్తుగా నిలుస్తుందని భావిస్తున్నారు.

విగ్రహం ఏర్పాటు ద్వారా కేవలం ఒక నాయకుడిని గౌరవించడం మాత్రమే కాకుండా, తెలంగాణ సామాజిక చరిత్రలో సాధారణ ప్రజలు పోషించిన పాత్రను గుర్తు చేయవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు తెలంగాణ ప్రజల పోరాట చరిత్రతో ముడిపడి ఉంది. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన కాలంలో ఉన్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారు.పాపన్న గౌడ్ జీవితం ధైర్యం, ఆత్మగౌరవం, స్వాభిమానం, ప్రజల పట్ల నిబద్ధతకు ప్రతీకగా పలువురు చరిత్రకారులు, సామాజిక వర్గాల ప్రతినిధులు పేర్కొంటారు. ఆయన పోరాటాన్ని ఒక సామాజిక వర్గానికి మాత్రమే పరిమితం చేయకుండా తెలంగాణ ప్రజల విస్తృత చరిత్రలో భాగంగా చూడాల్సిన అవసరంఉందనిపలువురుఅభిప్రాయపడుతున్నార

**ప్రభుత్వ నిర్ణయంపై హర్షం**

ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనే ప్రకటనపై గౌడ సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసే అవకాశం ఉంది. చాలా కాలంగా పాపన్న గౌడ్‌కు హైదరాబాద్‌లో ప్రముఖ ప్రదేశంలో గౌరవం కల్పించాలనే డిమాండ్లు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రకటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

విగ్రహం ఏర్పాటు కోసం స్థల ఎంపిక, రూపకల్పన, నిర్మాణం, ఆవిష్కరణ కార్యక్రమం వంటి అంశాలపై ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. విగ్రహం చుట్టూ పాపన్న గౌడ్ చరిత్రను వివరించే సమాచారాన్ని కూడా ఏర్పాటు చేస్తే సందర్శకులకు ఆయన జీవితం, పోరాటం గురించి అవగాహన కల్పించవచ్చనే సూచనలు వినిపిస్తున్నాయి.

**చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి**

చరిత్రలో గుర్తింపు పొందిన మహనీయుల విగ్రహాలు కేవలం అలంకరణ కోసం ఉండకూడదు. వారి జీవిత చరిత్ర, వారు ఎదుర్కొన్న పరిస్థితులు, సమాజానికి చేసిన సేవలు, వారి పోరాట స్ఫూర్తి గురించి యువత తెలుసుకునే విధంగా వాటిని ఉపయోగించాలి.

పాపన్న గౌడ్ విగ్రహం కూడా అదే విధంగా ఒక చారిత్రక కేంద్రంగా మారితే మరింత ప్రయోజనం ఉంటుంది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు హైదరాబాద్ సందర్శనకు వచ్చినప్పుడు తెలంగాణ చరిత్రలో పాపన్న పాత్ర గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

**రాజకీయాలకు అతీతంగా చారిత్రక గౌరవం**

మహనీయుల చరిత్రను రాజకీయాలకు అతీతంగా గౌరవించడం సమాజ బాధ్యత. తెలంగాణ చరిత్రలో వివిధ వర్గాలకు చెందిన అనేక మంది నాయకులు, కవులు, కళాకారులు, సామాజిక సంస్కర్తలు, యోధులు కీలక పాత్ర పోషించారు. వారి సేవలను గుర్తించడం ద్వారా సమాజంలో చారిత్రక అవగాహన పెరుగుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఈ ప్రకటన కూడా తెలంగాణ చరిత్రలో పాపన్న గౌడ్‌కు మరింత గుర్తింపును తీసుకురావడానికి దోహదపడే అవకాశం ఉంది. ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటైతే హైదరాబాద్ నగరానికి మరో చారిత్రక గుర్తు చేరినట్లవుతుంది.

పాపన్న గౌడ్ విగ్రహం ఒక విగ్రహంగా మాత్రమే కాకుండా---ఆత్మగౌరవం, ధైర్యం, సమానత్వం, ప్రజా పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలవాలి.

# తుమ్మటి మాధవరావు ఏకగ్రీవంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్

## ప్రకాశం జిల్లాకు దక్కిన మరో కీలక గౌరవం

ట్రైన్ ఎట్ న్యూస్19 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తుమ్మటి మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికతో ప్రకాశం జిల్లాకు రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక గుర్తింపు లభించింది. శాసన మండలిలో అనుభవం ఉన్న మాధవరావుకు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల రాజకీయ వర్గాల్లో ఆసక్తి వ్యక్తమవుతోంది.

**ఏకైక అభ్యర్థిగా నామినేషన్**

డిప్యూటీ చైర్మన్ పదవికి తుమ్మటి మాధవరావు ఏకైక అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మరెవరూ పోటీకి ముందుకు రాకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా పూర్తయింది. దీంతో శాసన మండలిలో కీలకమైన బాధ్యతను చేపట్టే అవకాశం ఆయనకు లభించింది.

సభా వ్యవహారాలపై అవగాహన, సభ్యులతో సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందించే తీరు వంటి అంశాలు ఆయనకు ఈ బాధ్యత నిర్వహణలో ఉపయోగపడతాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**ప్రకాశం జిల్లాకు గౌరవం**

తుమ్మటి మాధవరావు డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ప్రకాశం జిల్లా ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధికి రాష్ట్ర శాసన వ్యవస్థలో కీలకమైన పదవి దక్కడం గర్వకారణంగా పలువురు పేర్కొంటున్నారు.

జిల్లాలోని ప్రజా సమస్యలను రాష్ట్రస్థాయిలో మరింత బలంగా ప్రస్తావించేందుకు ఈ పదవి ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

**ప్రజా సమస్యలపై దృష్టి**

శాసన మండలి వేదికగా ప్రజా సమస్యలను ప్రస్తావించడంలోతుమ్మటిమాధవరావు చురుకుగా



వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సభా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడంతో పాటు సభ్యుల సమస్యలను,ప్రజాఅంశాలనుగౌరవించేవిధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుంది.

డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు కీలకం

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పదవి రాజ్యాంగబద్ధంగా ఎంతో ముఖ్యమైనది. చైర్మన్ అందుబాటులో లేని సమయంలో సభను నిర్వహించడం, సభా నియమాలను పాటించేలా చూడటం, సభ్యులకు సముచితంగా మాట్లాడే అవకాశం కల్పించడం వంటి బాధ్యతలు డిప్యూటీ చైర్మన్‌పై ఉంటాయి.

ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం, ఇతర పక్షాలకు చెందిన సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సభా గౌరవాన్ని కాపాడటం ఈ పదవిలో అత్యంత ముఖ్యమైన అంశం.

**రాజకీయ అనుభవానికి గుర్తింపు**

తుమ్మటి మాధవరావుకు డిప్యూటీ చైర్మన్ పదవి లభించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి గుర్తింపుగా కూడా భావిస్తున్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు శాసన వ్యవహారాల్లో అనుభవం ఉండటం ఆయనకు ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**అభినందనల వెల్లువ**

తుమ్మటి మాధవరావు ఏకగ్రీవంగా డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తున్నారు.

ప్రకాశం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి కీలక బాధ్యతకు ఎదిగిన మాధవరావు, తన పదవికి న్యాయం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను, శాసన మండలి గౌరవాన్ని మరింత పెంచాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

**ప్రజల ఆశలు**

కొత్త బాధ్యతతో తుమ్మటి మాధవరావు జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు, యువతకు అవకాశాలు, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై మరింత చర్చ జరిగేలా ఆయన తనవంతు పాత్ర పోషించాలని కోరుతున్నారు.

తుమ్మటి మాధవరావు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యమైన పరిణామం. ముఖ్యంగా ప్రకాశం జిల్లాకు ఇది ప్రత్యేక గౌరవంగా నిలిచింది.

సభా సంప్రదాయాలను కాపాడుతూ, అన్ని వర్గాల సభ్యులకు సముచిత గౌరవం ఇస్తూ, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలకు ప్రాధాన్యం ఇస్తారని ఆశిద్దాం.తుమ్మటి మాధవరావుకు త్రినెట్ న్యూస్ తరఫున హృదయపూర్వక అభినందనలు.

# బాల్య వివాహాలకు సహకరిస్తూ, ఆధార్ కార్డులో

## పుట్టిన తేదీ మార్పు చేస్తే చర్యలు తప్పవు.

మహబూబాబాద్ జిల్లా వార్తా లోకం ప్రతినిధి రాపోలు శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా (ఆగస్టు 19)



జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఐ డి ఓ సి లో జిల్లాలోని మీసేవ నిర్వాహకులకు బాల్య వివాహ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇ డి ఎం యుగంధర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహం జరుపుతున్న తల్లిదండ్రులు,మధ్యవర్తుల సహాయం తో, కొంతమంది మీ సేవ నిర్వాహకుల సహకారం తో ఆధార్ కార్డులు మార్చి, బాల్య వివాహాలకు సహకరిస్తున్నారని మాకు సమాచారం వచ్చింది అని, అటువంటి వారు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ మాట్లాడుతూ జిల్లాలో అధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయని, అందులో ఎక్కువగా తల్లిదండ్రులు పిల్లలు చదువుకున్నా కానీ చదువుకోలేదని చెప్పి , పిల్లల ఆధార్ కార్డు లో పుట్టిన తేదీ మార్పులు చేసి ,18 సంవత్సరాలు నిండాయని , బాల్య వివాహం చేసుకునే వారిని ఒప్పించి వివాహాలు చేస్తున్నారని, వారికి గ్రామస్థాయి నుంచి మరియు మీ సేవలో నుంచి సహకారం ఉంటుందని, ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ,బాల్య వివాహం నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్యవివాహానికి సహకరించే అందరూ శిక్షకు అర్హులేనని తెలియజేశారు. వయసు నిర్ధారణకు ఆధార్ కార్డు ప్రామాణికం కాదని పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా స్టడీ సర్టిఫికెట్ మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి నరేష్ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్ట్ అరుణ మరియు మీసేవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుమ్మరి పెల్లిలో తునికి జయ నాగరాజు,బొప్పారపు కమల బాలరాజు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026



జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో తునికి జయ నాగరాజు,బొప్పరపు కమల బాలరాజు ,మాధురి సాయి, జగిత్యాల మండలం సోమనపల్లి మాజీ సర్పంచ్ అంజన్న నూతన గృహప్రవేశానికి అలాగే తిప్పన్నపేట నాయకులు లైశెట్టి శేఖర్, అల్లిపూర్ గ్రామానికి చెందిన బసవేణి లావణ్య గంగరాజశీ గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై చీరలు కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అనేది పేదలకు ఒక వరం లాంటిదని గతంలో డబుల్ బెడ్రూంలో కన్నా ఈవి అనుకూల విధంగా కట్టుకునే వారికి ఎంతో ఆమోదయోగ్యం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సుర జగన్, సతీష్ రావు, పవన్, పోషాలు ,రవీందర్ రెడ్డి,అనుపురం శ్రీనివాస్,భూమయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం హరీష్ అంజిరెడ్డి, దొబ్బల వేణు, ఎం ఏ మొఖిద్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, మహిళా నాయకురాలు స్పందన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాటి శు భాకాంక్షలు



ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026

వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చని, అదీ ఫొటోగ్రఫీకి ఉన్న శక్తి అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చరిత్ర ను సచిత్రంగా ముందు తరాలకు అందించడంలో కూడా ఫొటోగ్రఫీ పాత్ర ఎనలేదని కొనియాడారు. ప్రతిఒక్కరి జీవితాల్లోని గతాన్ని, అందమైన అనుభూతుల్ని పదిలంగా భద్రపరచడంలో ఛాయాచిత్రాలకు ఏవీ సాటి రావన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు.

## గోపాలవారిపాలెంలో నవవధువు ఆత్మహత్య

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026



చిలకలూరిపేట మండలం గోపాలవారిపాలెంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శీలం రాజేశ్వరి (18) అనే వివాహిత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సుమారు ఏడు నెలల క్రితమే ఈమెకు వివాహం జరిగినట్లు సమాచారం. అయితే, ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది


## బాల్య వివాహాలకు సహకరిస్తూ, ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పు చేస్తే చర్యలు తప్పవు.



జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఐ డి ఓ సి లో జిల్లాలోని మీసేవ నిర్వాహకులకు బాల్య వివాహ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇ డి ఎం యుగంధర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహం జరుపుతున్న తల్లిదండ్రులు, మధ్యవర్తుల సహాయం తో, కొంతమంది మీ సేవ నిర్వాహకుల సహకారం తో ఆధార్ కార్డులు మార్చి, బాల్య వివాహాలకు సహకరిస్తున్నారని మాకు సమాచారం వచ్చింది అని, అటువంటి వారు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ మాట్లాడుతూ జిల్లాలో అధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయని, అందులో ఎక్కువగా తల్లిదండ్రులు పిల్లలు చదువుకున్నా కానీ చదువుకోలేదని చెప్పి , పిల్లల ఆధార్ కార్డు లో పుట్టిన తేదీ మార్పులు చేసి ,18 సంవత్సరాలు నిండాయని , బాల్య వివాహం చేసుకునే వారిని ఒప్పించి వివాహాలు చేస్తున్నారని, వారికి గ్రామస్థాయి నుంచి మరియు మీ సేవలో నుంచి సహకారం ఉంటుందని, ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ,బాల్య వివాహం నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్యవివాహానికి సహకరించే అందరూ శిక్షకు అర్హులేనని తెలియజేశారు. వయసు నిర్ధారణకు ఆధార్ కార్డు ప్రామాణికం కాదని పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా స్టడీ సర్టిఫికెట్ మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి నరేష్ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్ట్ అరుణ మరియు మీసేవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేబ్రోలులో 'ఈగల్ పల్లెబాట'.... మాదకద్రవ్యాలపై మహిళలకు అవగాహన

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026



మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో బుధవారం 'ఈగల్ పల్లెబాట' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సామాజిక జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, వారికి ఎప్పటికప్పుడు సరైన మార్గదర్శనం అందించాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్వాక్రా మహిళలు తమ కుటుంబాల్లో, గ్రామాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని సీఐ సూచించారు. కార్యక్రమం ముగింపులో మహిళలతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం విజయలక్ష్మి, సీసీ వెంకటరమణ, ఈగల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వందేమాతరం విషయంలో కాంగ్రెస్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్ దేశభక్తిపై రాజకీయాలు తగవు: బండి సంజయ్

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు2026



హైదరాబాద్: వందేమాతరం జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో స్పందించారు. స్వాతంత్ర్యోద్యమంలో కోట్లాది భారతీయుల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన వందేమాతరాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు దేశ ప్రజలను బాధించే విధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో వందేమాతరం ఆలాపన సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయ వివాదానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయగా, కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తమ పార్టీ చరిత్రలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్‌వల్లభభాయ్‌పటేల్‌తదితరులువందేమాతరాన్ని ఆలపించారని గుర్తుచేస్తూ బీజేపీ విమర్శలను తిప్పికొట్టారు.అయితే బండి సంజయ్ మాత్రం వందేమాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించారు. వందేమాతరం కేవలం ఒక పాట కాదని, భారత స్వాతంత్ర్యోద్యమంతో విడదీయలేని అనుబంధం ఉన్న జాతీయ గీతమని ఆయన అన్నారు. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులకు ఇది స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.

**సోనియా, ఖర్గేలపై తీవ్ర విమర్శలు**

వందేమాతరం ఆలాపన సమయంలో సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే వ్యవహరించిన తీరుపై బండి సంజయ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరాన్ని అవమానించడం దేశానికే సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను కాంగ్రెస్ నాయకత్వం మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది. వందేమాతరం ఆపాలని సోనియా గాంధీ సూచించలేదని, ఖర్గేకు కుర్చీ ఏర్పాటు చేయడానికే ఆమె మాట్లాడారని కాంగ్రెస్ వర్గాలు వివరణ ఇచ్చాయి. దీంతో ఈ వివాదం రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల స్థాయికి చేరింది.

**దేశభక్తికి రాజకీయ రంగు ఎందుకు?**

వందేమాతరం విషయంలో జరుగుతున్న వివాదం ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తోంది. దేశభక్తి, జాతీయ గౌరవం వంటి అంశాలను రాజకీయ పార్టీల మధ్య పోరాటానికి ఉపయోగించడం ఎంతవరకు సమంజసం అన్న చర్చ ప్రజల్లో మొదలైంది.దేశభక్తి అనేది ఒక పార్టీకి, ఒక సిద్ధాంతానికి, ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైనది కాదు. భారతదేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడిలో ఉండే భావన. వందేమాతరం పట్ల గౌరవం కూడా అదే దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది.బీజేపీ మాత్రం కాంగ్రెస్ చరిత్రలో ఒకప్పుడు వందేమాతరానికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ తన స్వాతంత్ర్యోద్యమ వారసత్వాన్ని ముందుకు తెస్తూ, వందేమాతరాన్ని తమ నాయకులు కూడా గౌరవించారని చెబుతోంది.

**చరిత్రను రాజకీయాలకు అతీతంగా చూడాలి**

వందేమాతరం రచయిత బంకిమ్ చంద్ర ఛటర్జీ. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఈ గీతం ప్రజల్లో అపారమైన జాతీయ చైతన్యాన్ని కలిగించింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో వందేమాతరం నినాదం ప్రతిధ్వనించింది.అందువల్ల వందేమాతరం చరిత్రను కేవలం ప్రస్తుత రాజకీయ విమర్శల కోణంలో చూడటం సరైనది కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఈ గీతం భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయం. దానిని గౌరవించడం అంటే దేశ చరిత్రను గౌరవించడమే.

ఇదే సమయంలో దేశంలోని భిన్న మతాలు, భిన్న విశ్వాసాలు, భిన్న సంప్రదాయాలను గౌరవించడం కూడా రాజ్యాంగబద్ధమైన బాధ్యత. వందేమాతరం పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడంలో వ్యక్తిగత విశ్వాసాలు, రాజ్యాంగ హక్కులపై కూడా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ తాను వందేమాతరానికి గౌరవంగా నిలబడతానని, అయితే తన మత విశ్వాసాల కారణంగా ఆలపించబోనని ఇటీవల పేర్కొన్నారు.

**బండి సంజయ్ వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం**

కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలోనూ చర్చకు దారితీసే అవకాశం ఉంది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మధ్య వందేమాతరం అంశంపై మాటల యుద్ధం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ గోవాలో జరిగిన కార్యక్రమంలో రెండు చరణాల వందేమాతరాన్ని ఆలపించడం ద్వారా బీజేపీ విమర్శలకు సమాధానం ఇచ్చింది.

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన పాత్రను ప్రశ్నిస్తూ ఎదురుదాడికి దిగారు. దీంతో వందేమాతరం వివాదం క్రమంగా చారిత్రక అంశం నుంచి రాజకీయ సిద్ధాంతాల మధ్య పోరాటంగా మారుతోంది.

**దేశం ముందు... రాజకీయాలు తర్వాత**

వందేమాతరం విషయంలో ఏ పార్టీ గెలిచింది, ఏ పార్టీ ఓడిపోయింది అన్నదానికంటే దేశ గౌరవం, స్వాతంత్ర్య పోరాట చరిత్ర, రాజ్యాంగ విలువలు ముఖ్యమైనవి. రాజకీయ పార్టీలు తమ తమ వాదనలను వినిపించుకోవచ్చు. కానీ జాతీయ చిహ్నాలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ ప్రజల భావోద్వేగాలను రాజకీయ లాభనష్టాల కోసం ఉపయోగించకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది.

బండి సంజయ్ చేసిన కౌంటర్‌లో ప్రధానంగా కనిపిస్తున్న అంశం ఇదే---వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తన చారిత్రక బాధ్యతను గుర్తు చేసుకోవాలని ఆయన కోరుతున్నారు. కాంగ్రెస్ మాత్రం తన స్వాతంత్ర్యోద్యమ వారసత్వాన్ని సమర్థించుకుంటోంది.

చివరికి వందేమాతరం ఎవరిది అనే ప్రశ్నకు సమాధానం ఒక్కటే---అది భారతదేశానిది. ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ఏ ఒక్క వర్గానికి చెందినది కాదు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తికి ప్రతీకగా వందేమాతరాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత. రాజకీయ విభేదాలు ఉండవచ్చు, సిద్ధాంత భేదాలు ఉండవచ్చు. కానీ దేశభక్తి విషయంలో భారతీయులందరూ ఒక్కటిగా నిలబడటం మాత్రమే దేశానికి నిజమైన గౌరవం.

## స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు సమీక్ష గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి

ట్రైన్ నెట్ న్యూస్ 19 ఆగస్టు 2026



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణుల పనితీరు, గ్రామస్థాయిలో పార్టీ బలం, నాయకుల సమన్వయం, అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీలకు అత్యంత కీలకమైనవి. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, పురపాలక సంస్థల్లో ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన నాయకత్వం ఎన్నికయ్యే అవకాశం ఉండటంతో ప్రతి పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో అధికార కూటమి తరఫున ఎన్నికలకు సిద్ధమయ్యే విధానంపై చంద్రబాబు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం**

రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలంటే గ్రామస్థాయి వ్యవస్థబలంగాఉండాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అన్నది స్థానిక నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచిస్తున్నట్లు సమాచారం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం పార్టీ గుర్తు మాత్రమే కాకుండా అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజలతో అనుబంధం, స్థానిక సమస్యలపై అవగాహన కూడా కీలకంగా మారుతుంది. అందువల్ల అభ్యర్థుల ఎంపికలో ప్రజాదరణ, సామాజిక సమీకరణాలు, గతంలో చేసిన సేవలు, పార్టీ పట్ల నిబద్ధత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని నాయకత్వం భావిస్తోంది.

**కూటమి సమన్వయానికి ప్రాధాన్యం**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి సమన్వయం ముఖ్యమైన అంశంగా మారింది. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు పరస్పర చర్చలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.

స్థానిక స్థాయిలో చిన్నచిన్న విభేదాలు ఎన్నికల సమయంలో పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. కూటమి ఐక్యతను కాపాడుతూ గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులను ముందుకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

**అభివృద్ధి కార్యక్రమాలే ప్రధాన ప్రచారాస్త్రం**

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు పార్టీ నాయకులకు సూచిస్తున్నట్లు సమాచారం. రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, పారిశుధ్యం, ఉపాధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను స్థానిక ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది.

స్థానిక సంస్థలు బలంగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీలు, మండలాలు, జిల్లాల స్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందించడానికి ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలను కేవలం రాజకీయ పోటీగా కాకుండా అభివృద్ధికి సంబంధించిన అంశంగా కూడా చూడాలని పార్టీ నాయకత్వం కోరుతోంది.

**నాయకుల పనితీరుపై దృష్టి**

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని అంచనా వేయడం, నాయకుల పనితీరును సమీక్షించడం, ప్రజలనుంచివస్తున్నఅభిప్రాయాలనుతెలుసుకోవడం వంటిఅంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల్లో గెలుపు కోసం చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామ, మండల స్థాయిలో పార్టీ కార్యకర్తలతో నిరంతరం సమావేశాలు నిర్వహించడం ద్వారా స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని నాయకత్వం భావిస్తోంది.

**ప్రతిపక్షాల వ్యూహాలకు దీటుగా**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా తమబలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో తన పాత బలాన్నినిలబెట్టుకునేందుకు ప్రయత్నించే అవకాశం ఉండగా, ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేయనున్నాయి.

ఈ నేపథ్యంలో అధికార కూటమి నాయకత్వం ఎన్నికలను తేలికగా తీసుకోకుండా ప్రతి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితిని అంచనా వేయాలని భావిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న అభిప్రాయం, స్థానిక నాయకులపై ఉన్న ఆదరణ, గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి.

**ప్రజల తీర్పే అంతిమం**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలకు అత్యంత దగ్గరగా జరిగే ఎన్నికలు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల కంటే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థి వ్యక్తిగత పరిచయం, గ్రామంలో చేసిన సేవలు, కుటుంబ సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన వంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల ఈ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందే అభ్యర్థులను ఎంపిక చేయడం రాజకీయ పార్టీలకు ప్రధాన సవాలుగా మారనుంది. అధికారంలో ఉన్న పార్టీకి ప్రభుత్వ పనితీరు ఒక అంశంగా ఉంటే, ప్రతిపక్షాలకు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రధాన అంశంగా మారుతుంది.

**ముందస్తు వ్యూహంతో చంద్రబాబు**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు సమీక్షకు రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేయడం, కూటమి భాగస్వాముల మధ్య సమన్వయం పెంచడం, సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది.

స్థానిక సంస్థల్లో బలమైన నాయకత్వం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత సమర్థంగా చేరుతాయని అధికార కూటమి భావిస్తోంది. మరోవైపు ప్రజలు తమ ప్రాంత అభివృద్ధికి ఎవరు నిజంగా పనిచేస్తారో అంచనా వేసి ఓటు వేయనున్నారు.

అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమికి ఒక పరీక్షగా, ప్రతిపక్షాలకు తమ రాజకీయ పునాదిని బలోపేతం చేసుకునే అవకాశంగా మారనున్నాయి. చంద్రబాబు సమీక్షల ద్వారా పార్టీ యంత్రాంగాన్ని ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం చేయడం ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో ముందుకు వెళ్లే వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు కనిపిస్తోంది.

## అలరించిన 'ఏదేశమేగినా ఎందుకాలిడినా' సినీ సంగీత విభావరి






**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 19 :**

ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 43వ సంచికగా "80 వసంతాల స్వతంత్ర భారత మహోత్సవాన్ని పురస్కరించుకుని "ఏదేశమేగినా ఎందుకాలిడినా" సినీ సినీ సంగీత విభావరి

శ్రీ త్యాగరాయ గాన సభలోని గుండవరపు హనుమంతరావు వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ జంగి నరేందర్ గౌడ్, ఉస్మానియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ శ్రీమన్నారాయణ , మోహన్ శ్రీ మల్లిక్, ప్రతాప్ మల్లాది, దుర్గాప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు సుధారాణి కృష్ణం రాజు నిర్వహణలో ప్రసిద్ధ గాయనీ గాయకులు జూనియర్ బాలు 'అగ్నివర్ష' నాగ శివ రామ్, మైమంజుల, భాను కస్తూరి, ఉష మల్లాది, ఎం.పి.లక్ష్మీదేవి, ఉమామహేష్ తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో సంస్థ చీఫ్ కో-ఆర్డినేటర్ కొండ రవీందర్ పాల్గొన్నారు.

## సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

## భాషా సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు




**రవీంద్ర భారతి, 19 :**

సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ భాషా సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎస్ఎంఎస్ గ్రూప్ చైర్మన్ జూపల్లి మంజుల రావు సహకారంతో లోక ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ నట రాజరామకృష్ణ జాతీయ నృత్యోత్సవం బుధవారం సాయంత్రం రవీంద్ర భారతిలో ప్రధాన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ నృత్యోత్సవానికి డా. కళాకృష్ణ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ఫార్మాసిటికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రాజు భాను, తెలంగాణ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ శంకర్ పండీ, వంశీ రాం బిల్డర్స్ సీఎండీ బద్వేలు సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండ్ జక్కుల త్రిశూల్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఒడిస్సీ నృత్యకారిణి గురుసుజాత మహోపాత్ర కునటరాజ రామకృష్ణ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు 2026 ప్రదానం చేశారు. అలాగే సాంప్రదాయం కల్చరల్ ట్రస్ట్ డైరెక్టర్స్వాతి సోమనాథ్ (ఆంధ్రప్రదేశ్) డాక్టర్ పేరిణి కుమార్ (తెలంగాణ), కథక్ సంజయ్ జోషి (తెలంగాణ) కూచిపూడి జ్వాలాముఖి పిన్న (తెలంగాణ); ఆంధ్ర నాట్యం గీత హజారే, ( మలేషియా), ఆంధ్ర నాట్యం సంజయ్ వడపల్లి ( హాంకాంగ్ ), ఆంధ్ర నాట్యం హరిత కనగల (తెలంగాణ),ఒడిస్సి దేబాశ్రీ పట్నాయక్ (తెలంగాణ), పేరిని సతీష్ (తెలంగాణ) లకు పద్మశ్రీ నటరాజ రామకృష్ణ జాతీయ అవార్డ్స్ -2026 లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. భారత శాస్త్రీయ సంగీత నృత్య కళలే ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతీయ మూలాలు మర్చిపోకుండా సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తున్న లోక ఆర్ట్స్ ను వారు అభినందించారు. అంతకముందు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ కళా కృష్ణ ఆంధ్ర నాట్య ప్రదర్శన, కేరళ చెందిన చిత్ర సుకుమారన్ మోహిని ఘట్టం, సిరాజుద్దీన్ పేరిణి నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జూపల్లి మంజుల, ఫెస్టివల్ చైర్మన్ బీఆర్ విక్రమ్ కుమార్, లోక ఆర్ట్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సి డి ఎఫ్ ఓ నేషనల్ సెక్రెటరీ సాయి వెంకటేష్, మెంబర్ ఒడిస్సా జగపతి జన, డాక్టర్ సజిని వల్లభనేని పలువురు నాట్యగురువులు పాల్గొన్నారు.

## తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి






**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 19 :**

"బృంద విహారి మ్యూజికల్ కాన్సర్ట్" పేరిట ప్రత్యేక తెలుగు హిందీ సినీ సంగీత కార్యక్రమంత్యాగరాయ గానసభలోని మారుతి కళా వేదికలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మాస్టర్ ఆర్.యల్. బాలాజీ కుమార్ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## స్వర సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో 46వ "సంగీత విభావరి"




**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 19 :**

స్వర సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో 46వ "సంగీత విభావరి" చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయనీ, గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి

## సినీ చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర జానకి

## తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి,






**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 19**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆర్.ఆర్.ఫౌండేషన్, సీల్వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "సీల్వెల్ సినీ సుస్వరాలు – 89" కార్యక్రమాన్ని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నా రెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినీ చిత్ర పరిశ్రమలో జానకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని ఆమని నిర్వహణలో "కలైమామణి జానకమ్మ స్వీట్ మెమోరీస్" శీర్షికతో ప్రత్యేక సంగీత విభావరిలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. అనంతరం గత 50 సంవత్సరాలుగా తమ స్వరంతో, పాటలతో సినీ రంగాన్ని అలరించిన సినీ నేపథ్య గాయనీ గాయకులకు "ఎస్. జానకి స్ఫూర్తి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు విజయలక్ష్మి శర్మ, నింబమూరి కృష్ణ, వేణు శ్రీరంగం, చింతలపల్లి శ్రీధరాచార్యులు, యాంకర్ వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం

## కళాకారులు ఆందోళన చెందవద్దు: మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు

**రూ.11 కోట్ల బకాయిల పరిష్కారానికి అత్యవసర చర్యలు**
**అధికారులకు తక్షణ ఆదేశాలు**



**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 19,**

తెలంగాణ రాష్ట్రంలోని జానపద కళాకారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. కళాకారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని స్పష్టం చేశారు. జానపద కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు బుధవారం మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించి వినతి పత్రాన్ని సమర్పించారు. 2023 నుంచి 2026 మధ్య ప్రభుత్వం, భాషా--సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పండుగలు, ఉత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో రాష్ట్రంలోని జానపద కళాకారులు, కళాబృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని వారు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన పారితోషికాలు, ప్రయాణ ఖర్చులు, ఇతర చెల్లింపులు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని మంత్రికి వివరించారు. కార్యక్రమాలు పూర్తయిన తరువాత బిల్లులు నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటంతో కళాకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

కళాకారులు సమర్పించిన వివరాల ప్రకారం సుమారు రూ.11 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి అర్హత కలిగిన కళాకారులు, కళాబృందాలకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

మంత్రి సానుకూలంగా స్పందిస్తూ..

చాలా కాలంగా పెండింగ్లో ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయంపై ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం భాషా--సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డితో మంత్రి మాట్లాడి పెండింగ్ బిల్లుల అంశంపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన వివరాలను పూర్తిగా పరిశీలించి, అర్హతను నిర్ధారించి, చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఎండోమెంట్ శాఖ నుంచి రావాల్సిన నిధులను సమన్వయం చేసి కళాకారుల బకాయిల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కళాకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. జానపద కళాకారులకు పెన్షన్లు, గుర్తింపు కార్డులు, ఐడీ కార్డులు, వివిధ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కళారంగానికి విశేష సేవలందించిన వారిని గుర్తించి అవార్డు గ్రహీతలను సన్మానించే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని చెప్పారు. జానపద కళలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని కళాకారుల ప్రతినిధులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ కళారూపాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపై కూడా ఉందన్నారు. కార్యక్రమంలో జానపద కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్ కుమార్, ఒగ్గు రవి, సోమరాజు శ్రీనివాస్, హిమగిరి, కృపాదానం, ఎస్. గణేష్, మురళీకృష్ణ, రాజకుమార్, ఒగ్గు ధర్మయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) 'C' డివిజన్ వన్ డే లీగ్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో ధృవ్ XI C.C. జట్టు యూత్ జ.జ.పై 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 19 :**

యూత్ C.C. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ధృవ్ XI C.C. 45.1 ఓవర్లలో 212 పరుగులు చేసింది. ఎం. వంశీ రెడ్డి అద్భుతమైన బ్యాటింగ్తో 80 బంతుల్లో 107 పరుగులు సాధించారు. ఆయన ఇన్నింగ్స్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి.213 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన యూత్ C.C. 140 పరుగులకే ఆలౌట్ అయింది. ధృవ్ XI C.C. బౌలర్లు వద్యావత్ గణేష్ మరియు ముదావత్ పవన్ అద్భుతంగా రాణించి చెరో 4 వికెట్లు పడగొట్టారు.వంశీ రెడ్డి, గణేష్, పవన్ సమిష్టి ప్రదర్శనతో ధృవ్ XI C.C. 72 పరుగుల ఘన విజయాన్ని నమోదు చేసింది.




## 31వ వార్డులో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ట్రై నెట్ న్యూస్. 19 ఆగస్టు 2026**



మహబూబాబాద్ జిల్లా (ఆగస్టు 19)మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాలతో వార్డులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136